بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

సంపుటి 6 సంచిక 44

వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

04 నవంబర్, 2021 క్రీ, శ. 04 నభువ్వత్ 1400 హి, శ.

28 రబీఉల్ అవ్వల్ 1443 హి, ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَطِیۡعُوا اللّٰہَ وَاَطِیۡعُوا الرَّسُوۡلَ
وَاحۡذَرُوۡا ۚ فَاِنۡ تَوَلَّیۡتُمۡ فَاعۡلَمُوۡۤا اَنَّمَا عَلٰی
رَسُوۡلِنَا الۡبَلٰغُ الۡمُبِیۡنُ

అనువాదం: అల్లాహ్‌కు విధేయులగుడు, ప్రవక్తకు విధేయులగుడు, (దుష్టత్వముల నుండి ) దూరముండుడు. మీరు విముఖులైనచో మా ప్రవక్త పని స్పష్టమైన సందేశము నందించుట మాత్రమే నని ఎరుగుడు.

(మా ఇదాహ్: 93)

---

**మానవ బలహీనతలను గూర్చి మనం అంచన వేయలేము. కావున దైవానుగ్రహం, దైవ సహాయం లేనిదే మానవుడు ఒక్క అడుగు కూడ వేయలేడు.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

**దైవ స్మరణలో లీనమయ్యే వారి స్థానం:-**

దైవానుగ్రహం మరియు దైవ సహాయం లేకుండా మానవుడు ఏమి చేయలేడు. మానవుడు దైవం వైపు ప్రేరేపితుడై, దేవుడిలో లీనవమైనప్పుడు అతని ద్వారా కొనసాగు పనులు దైవకార్యములన బడుతాయి. అప్పుడు అట్టి మానవుడిపై ఎంతో ఉజ్వల తేజస్సులు వెలుగొందుతాయి. మానవ బలహీనతలను గూర్చి మనం అంచన వేయలేము. కావున దైవానుగ్రహం, దైవ సహాయం లేనిదే మానవుడు ఒక్క అడుగు కూడ వేయలేడు. ఒకవేళ దైవ సహాయ సహకారాలు లేకున్నచో మానవుడు కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత మరల తన వస్త్రాలను ధరించే శక్తిని కూడ కల్గియుండడు అని కూడ నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను. మానవుడు తుమ్మడంతోనే మరణించునట్టి ఒక వింత జబ్బును వైద్యులు కనుగొన్నారు. మానవుడు బలహీనతల సమ్మేళనమనే విషయాన్ని నిశ్చయముగా గుర్తుంచుకోండి, ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఖులిఖల్ ఇన్సాను జయీఫా (నిసా:29) అని తెలియజేశాడు. మానవుని దంటూ ఏమియు లేదు. తల నుండి పాదాల వరకు ఉన్నటు వంటి అవయవాలకంటే ఎక్కువ జబ్బులు మానవున్ని పట్టి పీడిస్తుంటాయి. ఇన్ని బలహీనతల సమ్మేళనం, కారకుడైనందువలనే అతడు సురక్షితముగా, ప్రశాంతముగా జీవనం కొనసాగించుటకు దేవునితో అతని వ్యవహారము చాలా స్పష్టముగా ఉండాలి. ఆపై దేవుని నిజమైన, స్వచ్ఛమైన దాసుడిగా ఎదగాలి. ఇందుకోసం అతడు తప్పకుండా సత్యవంతుడిగా మారాలి. మానవ శరీర వ్యవస్థ కూడ సత్యతతోనే ముడిపడి యున్నది. కానీ వీరు సత్యతను వదిలి వేస్తారు. ఆపై ద్రోహాన్ని అలవర్చుకొని నేరాలను పెంచి పోషించు నట్టి చెడు లక్షణాలనే మూలముగా భావిస్తుంటారు. ఇలాంటి వారే మోసపోతుంటారు.

**అసత్యాన్ని అలవర్చుకోవడం వలన మానవుని హృదయం అంధాకారముగా మారిపోతుంది:-**

అసత్యాన్ని అలవర్చుకోవడం వలన మానవుడు తాత్కాలికముగా, కొంత సమయం వరకు ప్రయోజనం పొందవచ్చును. కాని వాస్తవమేమనగా, అసత్యాన్ని అలవర్చుకోవడం వలన మానవుని హృదయం అంధాకారముగా మారిపోతుంది. లోలోపలే ఒక చెదలు పట్టుకుంటుంది. ఒక అబద్దాన్ని కప్పిపుచ్చుకోవడానికి అతడు చాలా అబద్దాలు ఆడవలసి వస్తుంది. ఎందుకనగా ఒక అబద్దాన్ని నిజరూపంలో నిరూపించ వలసి ఉంటుంది. ఈ విధముగా లోలోపలే అతని సుగుణాలు, ఆధ్యాత్మికత వ్యర్థమైపోతాయి.

(2వ పేజిలో చదువుము)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**యాచించడం మంచిలక్షణం కాదు :-**

(1476) హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకటి రెండు అన్నం ముద్దల కోసం ఒక్కొక్క ఇంటికి తిరిగేవాడు నిజమైన పేదవాడు కాదు. అవసరం ఉన్నకూడ ఇతరులను అడగడానికి సిగ్గుపడుతూ, ప్రజలను అడుగకుండా వారి నుండి దూరముగా ఉండేవాడు నిజమైన పేదవాడు .

(1477) హజ్రత్ ముఆవియా రజియల్లాహ్ తాలా అన్హు హజ్రత్ ముఘీరహ్ బిన్ షుఅబ రజికు “ మీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి విన్నటు వంటి ఒక హదీస్‌ను తప్పకుండా నాకు వ్రాసి పంపగలరు ” అని ఒక లేఖ వ్రాసారు. అందుకు హజ్రత్ ముఘీరహ్ రజి ఇలా వ్రాసి పంపారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా ఇలా విన్నాను. అల్లాహ్ తాలా మూడు విషయాలను అయిష్టపడుతాడు. ఒకటి అనవసర విషయాలను గూర్చి మాట్లాడుకోవడం, రెండవది ధనాన్ని విచ్చల విడిగా ఖర్చు చేయడం, మూడవది పదే పదే ఇతరులను యాచించడం.

(సహి బుఖారి, సంపుటి 3, కితాబు జకాత్ ప్రచురణ 2008 ఖాదియాన్)

---

**ఇంత పెద్ద విశ్వంలో అల్లాహ్ తాలా మానవులను కేవలం కొన్ని రోజుల కొరకు పుట్టించి, తినిపించి, త్రాగించి ఆ తరువాత మరణాన్ని ప్రసాదించడానికే పుట్టించాడని భావించడం అజ్ఞానానికి నిదర్శనం.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు అల్ హుజ్‌రాత్ అధ్యాయానికి చెందిన 86వ సూక్తి వమా ఖలఖ్‌నస్సమావాతి వల్ అర్‌జ వమా బైనహుమా ఇల్లా బిల్ హఖ్ఖి వ ఇన్న స్సఅత లాతియతున్ ఫస్‌ఫహిస్సఫ్‌హల్ జమీల ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

అనగా ఏ ఉద్దేశం లేకుండానే భూమ్యా కాశములు సృష్టించబడ్డాయా? అని సూక్ష్మదృష్టితో పరిశీలించి చూడుము. ఇంత పెద్ద విశ్వాన్ని ఏ లక్ష్యముతో సృష్టించామో సూక్ష్మదృష్టితో చూసే ప్రతి విజ్ఞానవంతుడికి అర్థమవుతుంది. దీని ద్వారా తప్పకుండా సఅత (ఆ ఘడియా ) వస్తుందనే విషయం అర్థమవుతుంది. సఅత్ (ఆ ఘడియా) అనే పదాన్ని ప్రళయ దినము కొరకు కూడ ఉపయోగించబడింది. అంతేగాకా ప్రవక్తల శత్రువులు నాశనమై, ప్రవక్తలను విశ్వసించువారు సఫలీకృతులగు నిర్దేశిత సమయాన్ని కూడ సఅతు (ఆ ఘడియా) అని అంటారు. ఈ సూక్తి యొక్క మొదటి భాగం రెండు రకాల సఅతు (ఘడియ) కొరకు ఒక నిదర్శనం. భూమ్యాకాశముల సృష్టి మరియు ప్రవక్తల విజయం, ప్రవక్త యొక్క శత్రువుల వినాశనం కూడ ప్రళయ దినమునకు ఒక నిదర్శనము.

ప్రళయ దినమును గూర్చి ఆలోచించినచో ఒకవేళ మానవుని జీవితం కేవలం ఈ ప్రపంచంలోనే ముగిసిపోయినచో అనగా ఇంత పెద్ద విశ్వంలో అల్లాహ్ తాలా మానవులను కేవలం కొన్ని రోజుల కొరకు పుట్టించి, తినిపించి, త్రాగించి ఆ తరువాత మరణాన్ని ప్రసాదించడానికే పుట్టించాడని భావించడం అజ్ఞానానికి నిదర్శనం. ఇంత పెద్ద విశ్వాన్ని సృషించడానికి చాలా పెద్ద లక్ష్యమే ఉంటుంది. ఆ లక్ష్యము నెరవేరడం ఈ ప్రపంచంలో కనిపించడం లేదు. కావున మానవుని జీవితం ఈ ప్రాపంచిక జీవనంతోనే ముగిసిపోకూడదు. ఒక విధముగా చెప్పదలచినచో ఈ వ్యవస్థకున్న వైభవము దృష్ట్యా ఈ ప్రపంచం చాలా యుగాల వరకు కొనసాగాలి. ఈ క్రమంలోనే మానవుడు ఈ వ్యవస్థకున్న వైభవము దృష్ట్యా ఉన్నత స్థాయికి చేరుకోవలెను.

ఒకవేళ ఆలోచించి చూసినచో పూర్తి వ్యవస్థను ప్రక్కకు పెట్టిన కూడ దేవుడు సృష్టించిన చిన్న వస్తువులలో కూడ ఎన్నో అనంతమైన గోప్యతలు దాగి యున్నాయి. (2వ పేజిలో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సీరత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం
## (హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజియల్లాహ్ తాలా అన్హు)

**మహిళల స్థాయి:-**

అరబ్‌లో మహిళలకు సామాజిక పరంగా సముచిత స్థానం ఉండేది కాదు. సాధారణముగా మహిళలకు తమ భర్తను ఎంచుకోనే అధికారం ఉండేది. కాని ఆ అధికారం వివాహం తరువాత అనధికారముగానే ఉండేది. తెలివిగల మహిళలు తమ భర్తలను తమ ఆధీనంలో ఉంచుకునేవారు. యుద్ధాలలో కూడ మహిళలు పురుషుల వెంట వెళ్ళేవారు. యుద్ధంలో సైనికులను రెచ్చగొట్టడం, గాయపడిన వారికి చికిత్స చేయడం వంటివి మహిళల బాధ్యతలు. మహిళలు కవితలు కూడ వినిపించేవారు. మూర్ఖత్వపు కాలములో ఖున్సా అనే మహిళ కవిత్వంలో చాలా ప్రాముఖ్యతను చాటుకున్నది. తరువాత కాలంలో ఆ మహిళ ఇస్లాంను స్వీకరించినది.

ఆకాలంలో మహిళలకు ముసుగు ధరించడం వంటి ఆచారము ఉండేవి కాదు. ముసుగు లేకుండానే తిరుగుచుండేవారు. బహుభార్యత్వానికి ఒక పరిమితి ఉండేది కాదు. ఒక వ్యక్తి ఎంతమందినైన వివాహం చేసుకోవచ్చును. కొన్ని సందర్భాలలో తండ్రి వివాహం చేసుకున్న పర మహిళలను ఆ కొడుకులు వారసత్వంగా భావించుకునేవారు. కొన్ని ప్రాంతాలలో స్వంత అక్కచెల్లలను కూడ వివాహం చేసుకునేవారు. కాని అరబ్‌కు చెందిన గౌరవప్రదమైన వంశీయులు ఇలాంటి వివాహాలను తప్పు పట్టేవారు. అరబ్‌లో విడాకులు సర్వసాధరణముగా కొనసాగేవి. భర్త ఎప్పుడు అనుకుంటే అప్పుడే భార్యకు విడాకులు ఇచ్చేవాడు. బాలికలను కొన్ని ప్రాంతాలలో సజీవంగా సమాధి చేసేవారు. కాని ఇలా కొన్ని తెగల వారే చేసేవారు. అంతేగాని అరబ్ మొత్తం ఇలా చేసేవారు కాదు.

మహిళలకు వారసత్వ హక్కు ఉండేది కాదు. భర్త ఆస్థిలో భార్యకు హక్కు ఉండేది కాదు. చివరికి ఎవరికైన కొడుకులు లేనిచో వారు చనిపోయిన వెంటనే ఆ వ్యక్తి ఆస్థిని అతని సోదరులు తీసుకవెళ్ళేవారు. మృతుని భార్య మరియు అతని కుమార్తెలు ఖాళీ చేతులతో ఉండేవారు.

**ఆచార వ్యవహారాలు:-**

ఇస్లాం ఆవిర్భవించడానికి ముందు అరబ్ దేశంలో అనేక మతాలకు చెందిన ప్రజలు ఉండేవారు. వారు విభిన్న సంసృతి, సంప్రదాయాలను కల్గి ఉండేవారు. కాని అలవాట్లు మరియు గుణగణాల రీత్య అరబ్ ప్రజలందరు ఒకే జాతిని పోలినట్లుగా ఉండేవారు. పైన పేర్కొనబడిన గుణగణాలు, అలవాట్లు, అభిరుచులు అన్నియు అరబ్ ప్రజలందరిలో ప్రత్యేకముగా కనిపిస్తుంటాయి. ఈ క్రమంలోనే మూర్ఖత్వపు కాలంలో యస్రబ్‌లో ఫత్యూన్ అనబడే ఒక యూద నాయకుడు ఉండేవాడు. ఆ దుష్టుడు ఆ నగరంలో ఏ యువతి వివాహం చేసుకున్న కూడ మొదట అతని ఇంటికి పంపించవలెననే ఆదేశాన్ని జారి చేసేవాడు. ఆ తరువాతనే ఆ యువతి ఇతరులకు అనుమతించ బడుతుందని నిర్ధారించేవాడు. చివరికి ఒక రోషగాడు ఫత్యూన్‌ను హత్య చేశాడు. అదే విధముగా ఆ కాలంలో క్రైస్తవుల స్థితి కూడ సరిగా ఉండేది కాదు. ఈ విషయాన్ని మయూర్ గారు కూడ తమ పుస్తకంలో స్వీకరించారు. మొత్తానికి అరబ్‌కు చెందిన విగ్రహారాధకులు, యూదులు, క్రైస్తవులు అందరు గుణగణాలు, అలవాట్లు, అభిరుచుల రీత్య ఒకే విధానమును పాటించేవారు. హత్యలు, దోపిడీలు, జూదము, వ్యభిచారము, మద్యపానం వంటి ఎల్లప్పుడు వాడివేడిగా కొనసాగుచుండేవి.

ఆచార వ్యవహారాలను ఆచరించు విధానాలు కూడ ఒకే విధముగా ఉండేవి. వారు ఆచారాలను ఎంతగా పాటిస్తారనగా వాటి ముందు ధార్మిక సిద్ధాంతాలు కూడ విలువలేకుండా పోసాగాయి. చిత్రవిచిత్రమైన ఆచారాలు దేశమంతట వ్యాపించిపోయాయి. ఉదా॥ బలాజలామ్ అనే ఆచారము. అనగా ఒక ఖుర్బానిలో 10 మంది భాగస్వాములుగా చేరేవారు. కాని ఆ ఖుర్బాని మాంసంను భాగాలుగా పంచుకోకుండా బాణాల ద్వారా చిట్టీలు వేసుకొని పంచుకునేవారు. అలా ఎవరికి ఏ మాంస భాగం వచ్చేదో దానిని వారు తీసుకునేవారు. మరి కొందరికి ఏమి మిగిలేది కాదు. ప్రతి బాణానికి ఒక పేరు మరియు వేరు వేరు భాగాలను నిర్ధారించేవారు.

బాణాల ద్వారా శకునాలను కూడ తీసుకునేవారు. ఏ పని చేయాలనుకున్న బాణాల ద్వారా శకునాలను చూసుకున్న తరువాతనే చేసేవారు. కాబాలో కూడ శకునపు బాణాలను దాచి పెట్టేవారు. అక్కడికి చేరుకొని ప్రజలు శకునాన్ని చూసుకునేవారు. పక్షులు ఎగిరే విధానం ద్వారా కూడ శకునాన్ని చూసే ఆచారము ఉండేది.

అరబ్‌లో మరొక విచిత్రమైన ఆచరమేమనగా, కొన్ని తెగలకు చెందిన వారు ఏదేని ప్రయాణం కొరకు ఇంటి నుండి బయటికి వెళ్ళునప్పుడు ఒకవేళ మార్గ మధ్యలో నుండి ఏదేని కారణం చేత తిరిగి ఇంటికి రావలసి వచ్చినచో వారు ఇంటి ప్రధాన గుమ్మం నుండి గాకుండా దొడ్డి గుమ్మం ద్వారా లోనికి వచ్చేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ కూడ ఈ విషయాన్ని ప్రస్తావించినది.

మరి కొన్ని తెగలలో ఏ వ్యక్తి అయినా చనిపోయినచో వారు సమాధి వద్ద వారి ఒంటెను కట్టివేసేవారు. చివరికి అది ఆకలి దప్పికలతోనే అలమటించి చనిపోయేది. మహిళలు చాలా భయంకరముగా మృతుడిపై పడి ఏడ్చేవారు. సంవత్సరాల వరకు శోఖాన్ని పాటించేవారు.

అరబ్‌లో సాధారణముగా మహిళలు పశువుల పాలను తీసేవారు కాదు. అలా పాలు తీసే మహిళ ఉన్నచో ఆమెను చెడుగా భావించేవారు. ఒకవేళ ఎవరి వంశంలోనైన అలా పాలు తీసే మహిళ ఉన్నట్లు తెలిసినచో ఇతర వంశస్తులు ఆయా వంశం వారిని చులకనగా చూసేవారు.

జంతువులను విగ్రహాల పేరుమీద లేదా మొక్కుల పేరు మీద వదిలి వేసేవారు. ఇలాంటి ఆచారం కూడ కొనసాగుతుండేది. ఇలా మొక్కులు తీర్చుకోవడం కోసం పశువులను నాలుగు రకాలుగా విభజించారు.

(రాబోవు సంచికలో)

---

(మల్ఫూజాత్ 1వ పేజీ తరువాత) ఫలితముగా అట్టి మానవుడు దేవునిపైనే అసత్యకథనాలను అల్లుటకు, దైవ సందేశ హరులను, అవతార పురుషులను తిరస్కరించు స్థాయికి చేరుకుంటాడు, సహసిస్తాడు. అప్పుడు వారు దేవుని దృష్టిలో అజ్‌లమ్‌గా నిలుస్తారు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా మన్ అజ్‌లము మిమ్మనిఫ్ తరా అలల్లాహి కజిబాన్ అవ్ కజ్జబ బి ఆయాతిహి (అల్ అనామ్: 21). అనగా అల్లాహ్ కు అబద్ధాలను అంటగట్టు వాడికంటే మరియు అతని సూక్తులను తిరస్కరించువాడి కంటే దుర్మార్గుడు మరెవరైనా ఉన్నాడా?. అబద్ధము ఒక చెడు ఆపదలాంటిదనే విషయాన్ని ఖచ్చితముగా గుర్తుంచు కొనుము. అది ఒకరోజు తప్పకుండా మానవున్ని నాశనం చేస్తుంది. మానవుడు అబద్ధమాడుచూ దేవుని అవతార పురుషులను, అతని సూక్తులను తిరస్కరిస్తూ శిక్షింప బడడం కంటే భయంకరమైన ప్రతిఫలము మరొకటి గలదా?. అందుకే నిజాయితిని అలవర్చుకోండి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 333, ప్రచురణ 2018 ఖాదియాన్).

---

(తఫ్సీరుల్ ఖుర్‌ఆన్ 1వ పేజీ తరువాత)

మానవ శరీరాన్నే మనం తీసుకున్నచో ఆ వ్యవస్థ ఎంత సంక్లిష్టముగా ఉన్నదో అర్థమవుతుంది. వేలాది, లక్షలాది వైద్యశాస్త్రవేత్తలు, వైజ్ఞాన వంతులు వాటి ఆంతర్యమును తెలుసుకోవడానికి పరిశోధనలు చేస్తున్నారు. కాని నేటి వరకు మానవ శరీరంతో ముడిపడి ఉన్న ఆ ఆంతర్యాలనే పూర్తి స్థాయిలో తెలుసుకోలేక పోయారు. ఖుర్‌ఆన్ కరీం అవతరించిన కాలం తరువాత యూరోపియన్‌లు సైన్స్‌లో ఎంతో ఉన్నత స్థాయి ప్రగతిని సాధించారు. కాని నేటి వరకు కూడ మానవ శరీరంను గూర్చిన పూర్తి అవగాహన వారు సాధించలేక పోయారు.

అలాంటప్పుడు ఎంతో ప్రయోజనాత్మకమైన సూత్రాలను ఆధారం చేసుకొని పునాధులు వేసినటు వంటి ఈ విశ్వ సృష్టి లక్ష్యమును ప్రళయ దినమును తిరస్కరించు వారి వలే తిరస్కరించడం ఎంత వరకు సమంజసం.

అదే విధముగా ఈ వ్యవస్థ ప్రవక్తల సఫలీకృతకు మరియు వారి శత్రువుల వినాశనానికి నిదర్శనముగా నిలుస్తుంది. ఈ భూమండలాన్ని ఆకాశం నుండి వేరి చేసి చూడండి, దాని పరిస్థితి ఎలా ఉంటుందో గ్రహించండి. ఒక్కరోజు కూడ నిలకడగా ఉండలేదు. కావున ఆధ్యాత్మిక పరమైన ఆకాశం నుండి విడిగా ఉంటూ కూడ జీవనాన్ని సాగించవచ్చునని భావించేవారు ఎంతటి అంధులు. ఈ సంపూర్ణమైన వ్యవస్థలో భాగంగా ఉండడం వలనే ఈ భూమండలం ఏ విధముగానైతే సురక్షితముగా ఉంటుందో అదే విధముగా ఈ ఆధ్యాత్మిక వ్యవస్థలో భాగస్వాములవడం వలనే మానవుడు కూడ అన్ని రకాల వినాశనాల నుండి రక్షించబడుతాడు. లేనిచో అతడు రక్షించబడుటకు ఏ మార్గం కనిపించదు. ప్రత్యేకించి అతడు ఈ ఆధ్యాత్మిక వ్యవస్థపై దాడి చేసినచో అతడు ఏ మాత్రం మోక్షాన్ని పొందలేడు. కావున ఈ సూక్తి ద్వారా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువులకు "మీరు ఆధ్యాత్మిక ఆకాశంతో అనుబంధాలను తెంచుకు న్నందున మీ ఏ సామాగ్రి కూడ మీకు ప్రయోజనకారిగా నిలువదని, ఇకపై మీ వినాశనం చెందు మరియు ముసల్మానులు ప్రగతిని సాధించు సమయం ఆసన్నమైనదని" తెలుపడం జరిగింది

(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 107, ప్రచురణ ఖాదియాన్ 2010).

## జుమా ప్రసంగము

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత జరిగిన యుద్ధాలలో అనేక సందర్భాలలో ముసల్మానులు సంఖ్యా పరముగా చాలా తక్కువగానే ఉండేవారు. సిరియాతో యుద్ధం చేస్తున్న తరుణంలో కూడ ముస్లిం సైన్యం చాలా తక్కువ సంఖ్యలోనే ఉన్నది. ఆ సమయంలో హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఉమర్ రజికు శత్రువు సైన్యం చాలా అధికముగా ఉన్నది కావున సహాయక సైన్యాన్ని పంపించమని విన్నపాలు చేసుకునేవారు.

ఇస్లామీయ యుద్ధాలను గూర్చి అల్ ఇక్తఫా అనే ఒక పుస్తకాన్ని రచించడం జరిగింది. అందులో ఈ విధముగా గలదు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి రఫఅ ప్రాంతానికి చేరుకున్న తరుణంలోనే హజ్రత్ ఉమర్ రజి లేఖ అందినది. కాని హజ్రత్ ఉమర్ రజి తెల్పినట్లుగా ఆ లేఖలో ఎక్కడ వెనుదిరిగి రమ్మని ఆదేశిస్తారో అనే భయంతో వారు రాయబారి నుండి ఆ లేఖను తీసుకోలేదు.

హజ్రత్ ఉమర్ రజి ప్రతి 1000 మంది సైనికులపై ఒక అధికారిని నియమించారు. ఆ అధికారుల పేర్లు ఈ విధముగా గలవు. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్, హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్, హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్, హజ్రత్ ముసల్మా బిన్ మఖ్లద్. మరొక కథనము ప్రకారం ముసల్మా బిన్ మఖ్లద్‌కు బదులుగా ఖారిజా బిన్ హుజాఫాను అధికారిగా నియమించినట్లు గలదు.

ఇస్కిందరియాను ఏ విధముగా జయించారు అనే విషయాన్ని గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు. ఫస్తాత్‌ను జయించిన తరువాత హజ్రత్ ఉమర్ రజి ఇస్కిందరియాను జయించుటకు కూడ అనుమతినిచ్చారు. ఇస్కిందరియా మరియు ఫస్తాత్‌కు మధ్యలో ఉన్నటు వంటి క్రేవన్ ప్రాంతంలో భీకర యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో ముసల్మానులకు విజయం లభించగా ఇస్కిందరియా వరకు ఏ రోమన్ సైనికుడు కూడ ఎదురు నిలువలేక పోయారు. మఖూఖస్ జిజియా చెల్లించి ఒప్పందం చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు.

ఇస్కిందరియాను జయించడంతో మొత్తం ఈజిప్ట్ జయించబడింది. ఆ యుద్ధాలలో అధికులు ఖైదీలుగా పట్టుబడ్డారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 01 అక్టోబర్ 2021, ( 01 ఇఖా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఒకానొక సందర్భములో ఒక ఉపన్యాసంలో ప్రచార ప్రాధాన్యతను గూర్చి తెలియజేస్తూ హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు కాలంను గూర్చిన సంఘటనలను ప్రస్తావించుతూ ఇలా తెలిపారు:

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత జరిగిన యుద్ధాలలో అనేక సందర్భాలలో ముసల్మానులు సంఖ్యా పరముగా చాలా తక్కువగానే ఉండేవారు. సిరియాతో యుద్ధం చేస్తున్న తరుణంలో కూడ ముస్లిం సైన్యం చాలా తక్కువ సంఖ్యలోనే ఉన్నది. ఆ సమయంలో హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఉమర్ రజికు శత్రువు సైన్యం చాలా అధికముగా ఉన్నది కావున సహాయక సైన్యాన్ని పంపించమని విన్నపాలు చేసుకునేవారు. హజ్రత్ ఉమర్ రజి సైన్యంమొత్తాన్ని లెక్కించి చూశారు. కాని అప్పటికప్పుడు సైన్యాన్ని భర్తీ చేయడం సాధ్యం కాదని తెలుసుకున్నారు. అందుకు కారణం అరబ్ దేశానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ఇతర తెగలకు చెందిన నవయువకులు యుద్ధాలలో హతమైపోయారు లేదా అధికులు అప్పటికే సైన్యంలో చేరి యుద్ధాలు చేస్తున్నారు. కావున వారు ఈ విషయంలో సలహాలు సంప్రదింపులు తీసుకోవడం కోసం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనేక తెగల వారిని ఆ సమావేశానికి ఆహ్వానించారు. వారి ముందు పరిస్థితిని విడమర్చి చెప్పారు. అందుకు వారు ఫలాన తెగలో కొంత మంది నవయువకులు ఉన్నారని చెప్పారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఒక సేనాధిపతికి ఆ తెగ నుండి నవయువకులను ఏకం చేయాలని ఆదేశించారు. ఆపై హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు మీ సహాయం కొరకు 6వేల మంది సైనికులు పంపిస్తున్నాను, అతి కొద్ది రోజులలోనే వారు మీ వద్దకు చేరుకుంటారు. 3వేల మంది ఫలాన ఫలాన తెగకు చెందినవారు. ఇక మూడు వేల మందికి సమానులైన అమర్ బిన్ ముఅద్ది కర్బ్‌ను కూడ మీ వద్దకు పంపుచున్నాను అని లేఖ వ్రాసారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. మన ఒక నవయువకుడిని 3 వేల మందికి భిన్నముగా పంపించినచో అందుకు అతడు దీనిని తెలివి తక్కువ పని అని, ఖలీఫా ఆలోచించడం లేదా? ఒక వ్యక్తి 3వేల మందితో పోరాడగలడా? అని అంటాడు. కాని వారి విశ్వాసం ఎంత పటిష్టముగా ఉన్నదో చూడండి. హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు హజ్రత్ ఉమర్ రజి లేఖ లభించడంతోనే వారు ఆ లేఖను చదివి తన సైన్యంతో మీకు ఒక శుభవార్త. రేపు అమర్ బిన్ ముఅద్ది కర్బ్ మీ వద్దకు చేరుకుంటున్నారు అని తెలుపగా, మరుసటి రోజు సైనికులు ఎంతో ఉత్సాహంతో అమర్ బిన్ ముఅద్ది కర్బ్‌కు స్వాగతం పలికారు. ఆపై నినాదాలు చేశారు. అందుకు శత్రువులు బహుశా ముసల్మానులకు లక్ష రెండు లక్షల సైన్యం సహాయం కోసం వస్తుంది కావచ్చు అందుకే వారు అంతగా ఆనందంగా ఉన్నారని భావించారు. వాస్తవానికి అక్కడ అమర్ బిన్ ముఅద్ది కర్బ్ ఒక్కరే ఉన్నారు. వారి తరువాత ఆ 3వేల సైన్యంకూడ చేరుకున్నది. ముసల్మానులు శత్రువులను ఓడించారు. నిజానికి చూసుకున్నచో ఖడ్గాలతో జరిగే యుద్ధంలో ఒక వ్యక్తి మూడు వేల మందితో ఎలా పోరాడ గలడు?. మరల వారు ఇలా తెలిపారు. మాటల యుద్ధంలో ఒక వ్యక్తి కొన్ని వేల మంది వరకు తమ సందేశాన్ని చేరవేయగలడు. కాని వారు ఖలీఫా వాక్కుకు చాలా ప్రాధాన్యతను ఇచ్చేవారు. ఎంతగా అనగా హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అమర్ బిన్ ముఅద్ది కర్బ్‌ను మూడు వేల మందికి సమానమైన వ్యక్తి అని పంపించిన కూడ ఒక వ్యక్తి 3 వేల వ్యక్తికి ఎలా సమానుడు కాగలడు? అని ఏ ఒక్కరు అభ్యంతరం చెప్పనంతగా ప్రాధాన్యత నిచ్చారు. పైగా వారిని 3వేల మందికి సమానంగానే భావించారు. ఆ కారణంతోనే ఎంతో ఉత్సాహంతో ఉల్లాసంతో వారికి స్వాగతం పలికారు. ముసల్మానులు పలికిన ఆ స్వాగతంను చూసి శత్రువుల గుండెలు బెదిరిపోయాయి. బహుశా లక్ష రెండు లక్షల సైన్యం ముసల్మానులకు సహాయంగా వస్తుందని భావించారు. ఆ కారణం చేతనే శత్రువుల పాదాలు యుద్ధ మైదానంలో నిలబడలేక పోయాయి. ఫలితముగా ఓటమిపాలై పారిపోయారు. మరల వారు ఇలా తెలిపారు. ప్రారంభ కాలంలో కూడ మనం కూడ మన మనస్సులను సంతృప్తి పర్చుకోవలసి ఉంటుంది.

వాస్తవానికి వారు రజి యూరప్‌లో, స్పేయిన్‌లో, సిసిలీ వంటి దేశాలలో ఏ విధముగా ప్రచారం చేయాలి? అనే విషయాన్ని విడమర్చి

తెలియజేస్తున్నారు. ఆ సందర్భములో వారు ఈ సంఘటనను తెలిపారు.

ఈ రోజు ఈజిప్ట్ సామ్రాజ్యానికి చెందిన విజయాలను గూర్చి ప్రస్తావించబడును. ఈ సామ్రాజ్యంలోనే ఫర్మా అనే యుద్ధం జరిగింది. ఫర్మా అనేది ఈజిప్ట్‌కు చెందిన ఒక సుప్రసిద్ధ నగరం. ఈ నగరం రోమ్ సముద్రం మరియు పిలోజికి కుడి దిక్కున సమీపంలో ఉన్నటు వంటి నైలు నదికి చెందిన ఒక పాయయొక్క పర్వత ప్రాంతంపై ఉన్నది. అల్లామా షబ్లీ నుఅమాని తెల్పినట్లుగా బైతుల్ ముఖద్దస్‌ను జయించిన తరువాత హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి విన్నపం మేరకు హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజికు 4వేల సైన్యాన్ని ఇచ్చి ఈజిప్ట్ వైపు పంపినారు. కాని వెంటనే ఒకవేళ ఈజిప్ట్ చేరుకోవడానికి ముందే నా లేఖ నీకు అందినచో వెంటనే నీవు తిరిగి రమ్మని అనే మరొక ఆదేశాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో వారు అరీష్ అనే ప్రాంతానికి చేరుకునేలోగా వారికి హజ్రత్ ఉమర్ రజి లేఖ అందినది. అందులో ముందుకు వెళ్ళకూడదనే ఆదేశాలు ఉన్నప్పటికి, అది నిబంధనతో కూడిన ఆదేశం కావున హజ్రత్ అమర్ రజి మనం ఈజిప్ట్ సరిహద్దుకు చేరుకున్నాము, కావున మనం ముందుకే వెళ్దాం అని అరీష్ నుండి బయలు దేరి ఫర్మాకు చేరుకున్నారు.

ఇస్లామీయ యుద్ధాలను గూర్చి అల్ ఇక్తఫా అనే ఒక పుస్తకాన్ని రచించడం జరిగింది. అందులో ఈ విధముగా గలదు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి రఫఅ ప్రాంతానికి చేరుకున్న తరుణంలోనే హజ్రత్ ఉమర్ రజి లేఖ అందినది. కాని హజ్రత్ ఉమర్ రజి తెల్పినట్లుగా ఆ లేఖలో ఎక్కడ వెనుదిరిగి రమ్మని ఆదేశిస్తారో అనే భయంతో వారు రాయబారి నుండి ఆ లేఖను తీసుకోలేదు. అలాగే ముందుకు సాగుతూ రఫిఅ మరియు అరీష్ మధ్యలో ఉన్నటు వంటి ఒక చిన్న నగరానికి చేరుకున్నారు. ఆ నగరాన్ని గూర్చి అడిగి తెలుసుకోగా అది ఈజిప్ట్ సరిహద్దు ప్రాంతమని తెలిసింది. అప్పుడు వారు ఆ లేఖను తెప్పించుకొని చదివి చూశారు. ఆ లేఖలో మీతో పాటు ఉన్న ముస్లిం సైనికులను తీసుకొని వెనుకకు రండి అనే ఆదేశం గలదు. అప్పుడు వారు రజి తమ తోటి సైనికులతో ఇది ఈజిప్ట్ సరిహద్దుప్రాంతమని మీకు తెలియదా? అని అడిగారు. అందుకు వారు అవును మాకు తెలుసు అని సమాధానం ఇచ్చారు. మరల వారు ఇలా అన్నారు. అమీరుల్ మోమినీన్ ఈ లేఖలో నాకు ఒకవేళ మీరు ఈజిప్ట్ సరిహద్దుకు చేరుకోక ముందే నా లేఖ మీకు అందినచో మీరు వెనుదిరిగి రండి అని ఆదేశించారు. కాని ఈ లేఖ నాకు ఇప్పుడు ఈజిప్ట్ రాజ్యంలోకి ప్రవేశించిన తరువాత అందినది. కావున అల్లాహ్ పేరుతో ముందుకు కదలండి అని సూచించారు. మరొక కథనములో ఈ విధముగా కూడ పేర్కొనబడింది. అమర్ బిన్ ఆస్ రజి వాస్తవానికి ఫలస్తీన్‌లోనే ఉండేవారు, కాని అనుమతి లేకుండానే వారు తమ తోటి సైనికులను తీసుకొని ఈజిప్ట్‌కు బయలుదేరినారు. ఈ చర్య హజ్రత్ ఉమర్‌కు నచ్చలేదు. అందుకే హజ్రత్ ఉమర్ రజి వారికి లేఖ వ్రాసారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి అరీష్ ప్రాంతానికి చేరువలో ఉన్న సమయంలో వారికి హజ్రత్ ఉమర్ రజి లేఖ అందినది. కాని వారు ఆ లేఖను తీసుకోవడానికి నిరాకరించారు. అలా వారు అరీష్ నగరంలోకి ప్రవేశించి ఆ లేఖను తెప్పించుకొని చూశారు. ఆ లేఖలో ఈ విధముగా గలదు. అమర్ బిన్ ఆస్‌కు ఉమర్ బిన్ ఖత్తాబ్ వ్రాస్తున్న లేఖ ఇది. దైవ స్తోత్రముల తరువాత. నిశ్చయముగా మీరు మీ తోటి సైనికులతో ఈజిప్ట్‌కు బయలు దేరినారు. కాని అక్కడ రోమన్‌ల అతి పెద్ద సైన్యం ఉన్నది. మీతో చాలా తక్కువ సైన్యం ఉన్నది. ఉమర్‌ను అయినా నా ప్రమాణం! అల్లాహ్ మీకు శుభమును కల్గించుగాక!. ఒకవేళ మీరు వారితో అక్కడికి వెళ్ళకుండా ఉన్నచో చాలా బాగుండేది. కావున ఒకవేళ మీరు ఈజిప్ట్‌కు చేరుకోని చో మీరు వెను దిరిగి రండి అని గలదు. ఈ ప్రయాణంలో వారికి ఫర్మా నగరానికి చేరుకోవడానికి ముందు వరకు ఏ రోమన్ సైన్యం కూడ ఎదురుపడలేదు. ఏ ప్రాంతంలో రోమన్ సైన్యం తారస పడలేదు. పైగా అన్ని చోట్ల ఇస్లామీయ సైన్యాన్ని రోమన్ ప్రజలు ఎంతో ఘనముగా స్వాగతించారు. మొదటి సారిగా ఫర్మా నగరంలోనే రోమన్ సైనికులు ఎదురుపడ్డారు. ఇవి భిన్న కథనాలు. ఈ కథనాలలో అమర్ బిన్ ఆస్ రజి ఈజిప్ట్ సరిహద్దు ప్రాంతమైన అరీష్‌కు చేరుకున్న తరుణంలోనే వారికి హజ్రత్ ఉమర్ రజి లేఖ అందినది అనే కథనమే సరైనది. అంతేగాని ఈజిప్ట్ చేరుకున్న తరువాతనే లేఖ తీసుకోవాలనే ఉద్దేశంతో లేఖను తీసుకోకుండా కాలయాపన చేశారనే కథనము ఏ మాత్రం సరికాదు. మొత్తానికి వారు ఈజిప్ట్ సరిహద్దు నగరానికి చేరుకున్నారు కావున వారు ఈజిప్ట్ సామ్రాజ్యంలోకి ముందుకు వెళ్ళారు. ఎందుకనగా ఒక విశ్వాసం అడుగులు ఎన్నడు వెనకడుగు వేయవు. మొత్తానికి ఈ తరుణంలో ఈరానీయులు ఇస్లామీయ సైన్యం చాలా తక్కువ సంఖ్యలో ఉన్నదని, అంతగా చెప్పుకోదగిన ఆయుధాలు ఏమి వారి వద్ద లేవని, వారు చాలా రోజుల వరకు ముట్టడి చేయలేరని తెలుసుకొని, ఇస్లామీయ సైన్యాని కంటే ఎన్నో రెట్లు అధికముగా రోమన్ సైన్యమే ఉన్నదని గ్రహించి, ఇస్లామీయ సైన్యాన్ని ఓడించి తమ వెంట తీసుకవెళ్ళుతామని భావించసాగారు. ఈ ఆలోచనలతోనే రోమన్‌లు కోటలలో దాక్కున్నారు. మరోవైపు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజికు రోమన్ సైన్యం యొక్క శక్తి సామర్థ్యములను గూర్చిన అంచనా కూడ తెలిసింది. వారు ఆయుధాల పరంగా సైనిక పరంగా ముసల్మానుల కంటే ఎన్నో రెట్లు అధికముగా ఉన్నారు. తమపై బలవంతముగా ఉన్నారు. అందుకే వారు ఫర్మా నగరాన్ని జయించుటకు అకస్మిక దాడులు చేసి కోటల ద్వారాలను కూలగొట్టడం. లేదా నగరంలో తల దాచుకున్న వారందరి ధనధన్యాలు అయిపోయే వరకు ముట్టడి చేయడం. ఫలితముగా వారు ఆకలితో దిక్కుతోచని స్థితిలో బయటికి వస్తారు అని ఒక ప్రణాళికను రచించారు. ఆ ప్రణాళికలో భాగంగానే వారు కోటను ముట్టడి చేశారు. ఒకవైపు ముసల్మానులు చాలా కఠినముగా ముట్టడి చేయసాగారు, మరోవైపు రోమన్‌లు తమ మొండివైఖరిపైనే కూర్చొని ఉన్నారు. ఇలా చాలా మాసాల వరకు ముట్టడి కొనసాగింది. అప్పుడప్పుడు రోమన్ సైనికులు బయటికి వచ్చేవారు ఒకటి రెండు దాడులు చూసి మరల వెనుదిరిగి పోయేవారు. ఆ దాడులలో కూడ ముసల్మానులే ఆధికత్యను ప్రదర్శించేవారు. ఒక రోజు రోమన్ సైన్యం నగరం నుండి బయటికి వచ్చి ముసల్మానులతో యుద్ధం చేసింది. ఆ యుద్ధంలో ముసల్మానులే విజయాన్ని సాధించారు. రోమన్‌లు ఓటమిని చవి చూసి తమ నగరం వైపు పరుగులు తీశారు. ముసల్మానులు వారిని వెంబడించారు. కొందరు ముసల్మానులు రోమన్‌లు కోట ద్వారముల వరకు చేరుకోక ముందే కోట ద్వారముల వరకు చేరుకొని కోట ద్వారములు తెరిచి స్పష్టమైన విజయానికి మార్గంను సుమగం చేశారు.

బిల్ బీస్ విజయం. ఫర్మాను జయించిన తరువాత హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి బిల్‌బీస్ నగరం వైపు ముందుకు సాగారు. రోమన్‌లు వారిని అడ్డుకున్నారు. ఈ బిల్ బీస్ అనే నగరం ఫస్తాత్ నుండి 30 మైళ్ళ దూరంలో సిరియా మార్గంలో ఉన్నటు వంటి ఒక నగరం. ముసల్మానులు బిల్ బిలీన్‌ల కోటల వరకు చేరుకోకూడదని రోమన్‌లు ముసల్మానుల సైన్యాన్ని అడ్డుకున్నారు. ఈజిప్ట్ కట్టడాలను బాబిలేవన్ పేరుతో పిలుచుకునే వారని పురాతన నిఘంటువుల ద్వారా తెలుస్తుంది. ప్రత్యేకించి ఫస్తాత్ ఆవాసయోగ్యమైన ప్రాంతం అంతకు ముందు బాబిలేవన్ అని పిలువబడేది. రోమన్ సైనికులు ఈ ప్రాంతంలోనే యుద్ధం చేయాలని భావించారు. కాని హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి వారితో ఇలా అన్నారు. మీరు ఈ విషయంలో మా అభిప్రాయంను తెలుసుకోకుండానే తొందర పడకండి. ఎందుకనగా ఈ తొందర పాటు తనం వలన రేపు ఎలాంటి కారణాలను, సాకులను చూపడానికి వీలు ఉండదు. ఆపై ఇలా అన్నారు. మీరు మీ తరుపున ఒక రాయబారిగా అబూ మర్యామ్‌ను మా వద్దకు పంపండి అని కూడ తెలిపారు. కావున వారు యుద్ధం చేయకుండా ఆగిపోయారు. ఆపై వారు ఇద్దరు రాయబారులను పంపారు. ఆ ఇద్దరు రాయబారులు బల్‌బీస్ నగరానికి చెందిన పూజారులు. హజ్రత్ అమర్ రజి వారి ముందు ఇస్లాంను స్వీకరించు విషయంను, లేదా జిజియాను చెల్లించు విషయంను ప్రస్తావించుతూ ముసల్మానులు ఈజిప్ట్‌ను జయిస్తారని, అది ఎంత గొప్ప సామ్రాజ్యమనగా అక్కడ పరాయణం అధికముగా చేయబడుతుంది. కావున మీరు ఆ సామ్రాజ్యాన్ని జయించినచో అక్కడి ప్రజల పట్ల ఉపకారంతో వ్యవహరించుము, ఎందుకనగా వారి పట్ల బాధ్యత, వారి పట్ల బాంధవ్యాన్ని నెలకొలపడం వంటివి మీపై విధి చేయబడ్డాయి అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణిని గూర్చి కూడ తెలిపారు. ఆపై ఇవి బాధ్యతలు మరియు సత్సంబంధాలు అని తెలిపారు. అందుకు ఆ ఇద్దరు రాయబారులు ఈ విషయాలను విని ఇవి చాలా దూరపు బాంధవ్యాలు.

వీటిని ప్రవక్తలే పూర్తి చేస్తారు. మాకు అనుమతి ఇచ్చినచో మేము తిరిగి వచ్చి మీకు సమాధానం ఇచ్చెదము అని విన్నవించుకున్నారు. అందుకు హ్రజత్ అమర్ బిన్ ఆస్ రజి వారితో మీరు నాలాంటి వ్యక్తిని మోసం చేయలేరు. నేను మీకు మూడు రోజుల సమయాన్ని ఇస్తున్నాను. ఈ విషయంలో మీరు చాలా బాగుగా చర్చించుకొని మీ అభిప్రాయాన్ని తెలియ జేయండి అని అన్నారు. అప్పుడు ఆ ఇరువురు రాయబారులు మరొక రోజు వ్యవధిని అడిగారు. అందుకు వారు రజి వారికి మరొక రోజు వ్యవధిని పొడిగించారు. మొత్తానికి ఆ ఇరువురు రాయబారులు అక్కడి నుండి బయలుదేరి ఖబ్తిల నాయకుడైన మఖూఖస్ వద్దకు మరియు రోమన్ చక్రవర్తి తరుపున ఈజిప్ట్‌కు రాజుగా నియమించబడిన అర్తబూన్ వద్దకు చేరుకొని ముసల్మానులు తెల్పిన విషయాలను వారి ముందు ప్రస్తావించారు. అర్తబూన్ ముసల్మానుల ప్రస్తావనను తిరస్కరించాడు. యుద్ధం చేయాలని గట్టిగా నిశ్చయించుకున్నాడు. ఆపై రాత్రికి రాత్రియే ముసల్మానులపై దాడి చేశాడు. అర్తబూన్‌కు 12 వేల సైన్యం ఉన్నట్లుగా పేర్కొనబడింది. ఆ దాడి వలన ముసల్మానులలో చాలా మంది అమరులైనారు. రోమన్‌ల సైన్యంలో 1000 మంది సైనికులు మృతి చెందగా 3000ల మంది సైనికులు బంధీలుగా పట్టుబడ్డారు. అర్తబూన్ యుద్ధ మైదానాన్ని వదిలి పారిపోయాడు. మరి కొందరు రచయితలు మాత్రం అతడు ఆ యుద్ధంలోనే మృతి చెందాడని పేర్కొన్నారు. ముసల్మానులు అతనితో పాటు అతని సైన్యాన్ని ఇస్కిందరీయా వరకు ఓడిస్తూ వెళ్ళారు. ముసల్మానులు బిల్‌బీస్ నగరంలో నెల రోజుల పాటు ఉన్నట్లు రచయితలందరు ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అన్ని రోజులు యుద్ధం జరిగేది. కాని చివరికి ముసల్మానులకు విజయం చేకూరింది. ఈ యుద్ధం తీవ్రమైనదా?, సాధారణమైనదా? అనే విషయంలో మాత్రం బిన్నాభిప్రాయాలను వ్యక్త పరిచారు.

ఈ యుద్ధంలో ఒక సంఘటన చోటు చేసుకున్నది. ఆ సంఘటన ముసల్మానుల వివేకతను మరియు వారి ఉన్నత లక్షణాలను గూర్చి తెలియ పరుస్తుంది. ఆ సంఘటన ఈ విధముగా గలదు. బిల్ బీస్‌లో అల్లాహ్ తాలా ముసల్మానులకు విజయాన్ని చేకూర్చినప్పుడు అచట మఖూఖస్ కుమార్తే అర్మానూసా కూడ పట్టుబడింది. వాస్తవానికి ఆమే తన తండ్రికి చాలా ఇష్టమైన కుమార్తే. ఆమే తండ్రి ఆమే వివాహంను ఖస్తన్‌తీన్ బిన్ హర్కిల్‌తో జరిపించాలని నిశ్చయించాడు. కాని ఇందుకు అతని కుమార్తె సుముఖముగా లేకుండెను. అందుకే ఆమే తన చెలికత్తెలతో, సేవకురాల్లతో విహారానికి బిల్‌బీస్‌కు వచ్చారు. మొత్తానికి అమెను ముసల్మానులు బంధించినప్పుడు హ్రజత్ అమర్ బిన్ ఆస్ రజి అనుచరులందరిని సమావేశ పర్చి, వారి ముందు దేవుని ఆదేశమైన అల్ జజాఉల్ ఎహ్‌సాన్ ఇల్లల్ ఎహ్‌సాన్ అనగా ఉపకారమునకు ప్రతిఫలం పరోపకారము గాకుండా మరేదైనా ఉంటుందా? అనే సూక్తి చదివి వినిపించారు. మరల వారు ఆ సూక్తిని అనగా అల్ జజా ఉల్ ఎహ్‌సాన్ ఇల్లల్ ఇహ్‌సాన్‌ను ఆధారము చేసుకొని అనుచరులతో ఇలా అన్నారు. మఖూఖస్ మన ప్రియతమ దైవ ప్రవక్తకు ఒక బహుమానంను అందించారు. కావున ఈ విషయంలో నా అభిప్రాయమేమనగా, మనం అందుకు బదులుగా వారి కుమార్తెను, చెలికత్తెలను, సేవకురాల్లను, వారి ధన ధాన్యములను తిరిగి మఖూఖస్‌కే అప్పగించుదాము అని తెలిపారు. అందుకు అనుచరులందరు అట్టి అభిప్రాయాన్ని ఏకీభవించారు. ఆ తరువాత అమర్ బిన్ ఆస్ రజి మఖూఖస్ కుమార్తే అర్మానూసాను, ఆవే చెలికత్తెలను, సేవకురాల్లను, వజ్రవైడుర్యాలతో పాటు ఎంతో గౌరవముగా, సాంప్రదాయ బద్ధముగా వారి తండ్రి వద్దకు పంపించారు. వారు తిరిగి వెళ్ళుచున్న సమయంలో ఒక సేవకురాలు అర్మానూసాతో మనకు నలువైపుల అరబ్‌ల సామ్రాజ్యమే ఉన్నది అని తెలుపగా, అందుకు అర్మానూసా నాకు అరబ్‌ల సామ్రాజ్యములో లభించినంత రక్షణ, భద్రత మా తండ్రిగారి రాజ్యములో కూడ లభించడం లేదని సమాధానం ఇచ్చారు. మొత్తానికి ఆమే తన తండ్రి వద్దకు చేరుకొని ముసల్మానుల వ్యవహారంను గూర్చి తెలియపర్చగా, వారు అందుకు ఎంతగానో ఆనందించారు.

ఉమ్మే దనైన్ విజయం. బిల్‌బీస్ విజయం తరువాత హ్రజత్ అమర్ బిన్ ఆస్ రజి ఎడారి సరిహద్దులను దాటుతూ నైలు నదికి సమీపంలో మరియు ఖలీజ్ తరాజాన్ నది ముగింట ఉన్నటు వంటి నగరమైన ఉమ్మే దనైన్‌కు చేరుకున్నారు. ఈ ఖలీజ్ నది, సూయజ్ కాలువ సమీపంలో ఈజిప్ట్ నగరాన్ని రోమ్ సముద్రంతో కలుపుతుంది. ఆ ప్రాంతములోనే నేడు ఖాహిర నగరానికి చెందిన అజ్ బకియా అనే ఒక పెద్ద వీధి గలదు. ఆ కాలంలో ఉమ్మే దనైన్ అనే నగరం ఆ ప్రాంతంలో గలదు. ఆ నగరపు కోటలలోనే రోమన్‌లు దాచుకొని ద్వారాలు ముసుకున్నారు. ఆ నగరానికి సమీపంలోనే నైలు నదికి చెందిన ఒకచిన్న తీరం ఉండేది. ఆ తీరం వద్దనే చాలా పడవలు ఉండేవి. ఈ నగరం బాబిలీన్‌కు ఉత్తర దిశలో ఉన్నది. ఈ బాబిలీన్ కూడ ఈజిప్ట్ రాజ్యానికి చెందిన అతి పెద్ద కోటగల గలదు. ఈ కారణం చేతనే ఉమ్మే దనైన్ నగరాన్ని ఈజిప్ట్‌ల అతి ప్రియమైన నగరముగా, మరియు పూర్వ కాలంలో ఫిర్‌ఔన్ రాజధానిగా ఉన్నటు వంటి ఈ నగరంను ఈజిప్ట్ యొక్క మొదటి సైనిక నగరముగా పేర్కొవడం జరుగుతుంది. ఉమ్మే దనైన్ నగర సమీపానికి చేరుకొని ముసల్మానులు బస చేశారు. మరోవైపు రోమన్‌లు బాబిలీన్ నగరానికి ఎంతో బలమైన సైన్యాన్ని చేర్చి ఉమ్మేదనైన్ కోటలను కట్టుదిట్టం చేసి, యుద్ధానికి అన్ని రకాల ఏర్పాటు చేసుకున్నారు. గూడాచారుల ద్వారా హ్రజత్ అమర్ బిన్ ఆస్ రజికు తన వద్ద ఉన్నటు వంటి సైన్యం రోమన్‌లతో యుద్ధం చేయడానికి గాని, నగరాన్ని ముట్టడి చేయడానికి గాని సరిపోదని తెలిసిపోయింది. కావున వారు ఒక రాయబారి ద్వారా ఒక లేఖను మదీనాకు పంపినారు. ఆ లేఖలో వారు తాము ఈజిప్ట్ వైపు చేసిన ప్రయాణ వివరాలు, కోటల స్థితి గతులు, వాటి దాడులు చేయడానికి కావలసిన సైన్యంను గూర్చి తెల్పుచూ సహాయాన్ని కోరినారు. మరోవైపు సహాయ సైన్యం అతి త్వరలో చేరుతుందని సైన్యంలో ప్రకటన చేశారు. ఆ తరువాత ఉమ్మే దనైన్ వైపు బయలు దేరినారు. ఆ నగరాన్ని ముట్టడి చేసి వారి అహార సామాగ్రిని, సైనిక చర్యలను అడ్డుకున్నారు. బాబిలీన్‌లో ఉన్నటు వంటి సైన్యం వీరివైపు రావడానికి సహసించలేదు. ఎందుకనగా బిల్‌బీస్‌లో అర్తబూన్ ఏ విధముగా మృతి చెందాడో వారికి తెలిసింది. పైగా అరబ్‌లతో మైదానాలలో యుద్ధం చేయడం వారికి తగదనే విషయాన్ని కూడ వారు అర్థం చేసుకున్నారు. ఉమ్మే దనైన్ నగరపు సైనికులు అప్పుడప్పుడు బయటికి వచ్చేవారు, చిన్న చిన్న దాడులు చేసి దాడి తీవ్రతను తట్టుకోలేక తిరిగి వెనుదిరిగి పారిపోయేవారు. కొన్ని వారాలు ఇలాగే గడిచాయి. ఆ తరుణంలోనే మదీనా నుండి మొదటి సహాయక సైన్యం బయలుదేరిన విషయం, మరియు ఒకటి రెండు రోజులలోనే చేరుకుంటుందనే విషయం కూడ తెలిసింది. ఆ వార్త ద్వారా ముసల్మానుల ఉత్సాహం, ధైర్యం రెండు అధికమయ్యాయి. హ్రజత్ ఉమర్ రజి ఇస్లామీయ సైన్యానికి సహాయం అందించడం కోసం 4వేల మంది సైన్యాన్ని పంపించారు. హ్రజత్ ఉమర్ రజి ప్రతి 1000 మంది సైనికులపై ఒక అధికారిని నియమించారు. ఆ అధికారుల పేర్లు ఈ విధముగా గలవు. హ్రజత్ జుబైర్ బిన్ అవామ్, హ్రజత్ మిఖ్దాద్ బిన్ అస్వద్, హ్రజత్ ఉబాదహ్ బిన్ సామత్, హ్రజత్ ముసల్మా బిన్ మఖ్లద్. మరొక కథనము ప్రకారం ముసల్మా బిన్ మఖ్లద్‌కు బదులుగా ఖారిజా బిన్ హుజాఫాను అధికారిగా నియమించినట్లు గలదు. హ్రజత్ ఉమర్ రజి ఈ సైన్యాన్ని పంపించడంతో పాటు హ్రజత్ అమర్ బిన్ ఆస్ రజికు ఒక లేఖనువ్రాసారు. ఇప్పుడు నీకు తోడుగా 12వేల సైన్యం ఉన్నది. ఈ సంఖ్య తక్కువగా ఉన్నందున ఎన్నడు ఓటమిని చవిచూడదు. మరోవైపు రోమన్‌లు యుద్ధ వీరులైన ఖబ్తీలను వెంట పెట్టుకొని ముసల్మానులతో యుద్ధం చేయడానికి బయలు దేరినారు. ఇరు పక్షాలకు చెందిన సైన్యాలు భీకరముగా యుద్ధం చేశాయి. హ్రజత్ అమర్ బిన్ ఆస్ రజి యుద్ధ వ్యూహంలో భాగంగా తమ సైన్యాన్ని మూడు భాగాలుగా విభజించారు. ఒక భాగాన్ని ఎర్ర పర్వతము అనే ప్రాంతం వద్ద ఉంచారు. రెండవ భాగాన్ని ఉమ్మే దనైన్‌కు సమీపంలోని నైలు నది అంచున నిలిపారు. మూడవ భాగాన్ని తీసుకొని శత్రువులతో పోరాడడం కోసం బయలుదేరినారు. యుద్ధం భీకరముగా కొనసాగుచున్నది. సమయాన్ని చూసి ఎర్ర పర్వతపు అంచున దాగి ఉన్న సైన్యం వెనుక నుండి ఒక్కసారిగా దాడి చేసింది. ఫలితముగా శత్రుసైన్యపు క్రమబద్ధీకరణ చెల్లాచెదురైనది. అలా వారు ఉమ్మే దనైన్ వైపు పారిపోవుటకు ప్రయత్నించారు. అక్కడ అంతకు ముందే ఇస్లామీయ సైన్యపు రెండవ భాగం దాగియున్నది. కావున వారు శత్రు

సైన్యాన్ని అడ్డుకున్నారు. అలా రోమన్ సైన్యం ఇస్లామీయ సైన్యపు 3 భాగాల మధ్యలో చిక్కుకపోయింది. చివరికి శత్రువులు పరాజయం పొందారు.

ఇతర విజయాలను గూర్చిన కథనాలు. ఉమ్మే దనైన్‌ను జయించిన తరువాత మొదట హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఫయూమ్ అనే ప్రాంతాన్ని జయించారు. ఆ ప్రాంతంలో జరిగిన యుద్ధంలో ఆ ప్రాంత నాయకుడు హతమార్చబడ్డాడు. ఆ తరువాత అయినుశంష్ అనే ప్రాంతంలో రోమన్‌లు ముసల్మానులతో యుద్ధం చేశారు. ఈ యుద్ధానికి ముందే 8 వేల సైన్యం వచ్చి హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి సైన్యంలో చేరిపోయింది. ఆ సైన్యానికి సేనాధిపతిగా హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ కొనసాగారు. వారిలో హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్, హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ మరియు ముసల్మా బిన్ మఖ్లాద్ వంటి వారు కూడ పాల్గొన్నారు. ఈ యుద్ధాన్ని కూడ ముసల్మానులు జయించారు. ఈ యుద్ధం తరువాత ఫయూమ్ రాష్ట్రం మొత్తాన్ని ముసల్మానులు జయించారు. ఇస్లామీయ సైన్యపు ఒక భాగం మనూఫూయా రాష్ట్రపు రెండు నగరాలైన అస్రీబ్ మరియు మనూఫ్ నగరాలను జయించింది. బాబిలేవన్ కోటల యుద్ధం లేదా ఫిస్తాత్ విజయమును గూర్చి చరిత్ర కారులు ఈ విధముగా వ్రాసారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఉమ్మే దనైన్‌ను జయించిన తరువాత బాబిలేవన్ కోటల వైపు బయలు దేరినారు. ఆ కోటలను ఎంతో వ్యూహాత్మకముగా ముట్టడి చేశారు. నేడు ఆ నగరాన్నే ఫిస్తాత్ అని పిలుస్తారు. ఆ ప్రాంతానికి ఫస్తాత్ అని పేరు రావడానికి గల కారణమేమనగా, అరబిలో గుడారాన్ని ఫస్తాత్ అని పిలుస్తారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి కోటలను జయించిన తరువాత అక్కడి నుండి బయలు దేరాలని హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఆదేశాలు జారి చేశారు. కాని అప్పటికే హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి గుడారంపై ఒక పక్షి పిచుకగూళ్ళను నిర్మించుకున్నది. ఆ క్రమంలో వారి దృష్టి ఆ పిచుక గూటిపై పడగా వారు ఆ గుడారమును అక్కడే వదిలి పెట్టి బయలు దేరమని ఆదేశించారు. హజ్రత్ ఉమర్ రజి ఇస్కిందరియా నుండి తిరిగి వస్తూ ఆ గుడారము సమీపంలోనే నగరాన్ని ఏర్పాటు చేశారు. అందుకే ఈ నగరం ఫస్తాత్ పేరుతో ప్రాముఖ్యతను సంతరించుకున్నది. కోటలలో దాచుకున్న సైన్యం 5 వేల నుండి 6 వేల వరకు ఉండవచ్చునని భావించారు. పైగా వారందరు ఆయుధాలతో సిద్ధముగా ఉన్నారు. హజ్రత్ అమర్ బాబిలేవన్ కోటలను ముట్టడి చేశారు. ఇస్కిందరియా తరువాత బాబిలేవన్ కోటలే చాలా కట్టుదిట్టమైన కోటలు. ఇక్కడి కోటలను కాల్చిన ఇటుకలతో నిర్మించారు. నలువైపుల నైలు నది నీటి ప్రవాహం కొనసాగుతుంది. ఈ కోట నైలు నది మధ్యలో నిర్మించబడింది. ఓడలు, పడవలు కోట ముఖ ద్వారము వద్దకు వచ్చి నిలిచేవి. అందుకే ఈ ప్రాంతంను ప్రభుత్వ కార్యకలాపాల కోసం చాలా అనుకూలమైన ప్రాంతంగా భావించేవారు. కాని అరబ్‌లు ఇంత పటిష్టమైన కోటలపై దాడులు చేయడానికి కావలసిన ఆయుధాలను సమకూర్చుకోలేక పోయారు. వీరు అందుకు సముఖముగా లేరు. వారు వీరితో మైదానంలో పోరాడుటకు సిద్ధముగా లేరు. హజ్రత్ అమర్ రజి ముందుగా ఆ కోటలను ముట్టడి చేయుటకు సన్నాహాలు ప్రారంభించారు. ఈజిప్ట్‌ను పాలిస్తున్న మఖూఖస్ హజ్రత్ అమర్ బిన్ ఆస్ కోటలను ముట్టడి చేయడాని కంటే ముందే ఆయా కోటలలోకి చేరుకొని యుద్ధానికి తగిన ఏర్పాట్లు ప్రారంభించాడు. హజ్రత్ జుబైర్ రజి గుర్రముపై స్వారి చేస్తూ కోట నలువైపుల పర్యటిస్తూ ఖందకాలను పరిశీలించారు. అవసరమున్న ప్రతిచోట సరిపడు సైనికులను, గుర్రాలను నియమిస్తూ ముందుకు కొనసాగారు. ఈ ముట్టడి 7 నెలల వరకు కొనసాగుతూనే ఉన్నది. జయాపజయాల తీర్పు వెలువడడం లేదు. ఈ మధ్య కాలంలో రోమన్ సైనికులు అప్పుడప్పుడు బయటికి వచ్చి చిన్నపాటి యుద్ధాలు చేసి తిరిగి కోటలోకి పారిపోయేవారు. ఆ సమయంలోనే హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజిను భయపెట్టుటకు, ముసల్మానులు తప్పని సరిపరిస్థితులలో ఒప్పందం చేసుకోవాలని ఒత్తిడి తీసుకరావడం కోసం మఖూఖస్ తన రాయబారిని పంపించాడు. హజ్రత్ అమర్ రజికూడ హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ రజిను ఒప్పందం చేసుకోవడానికి పంపించారు. ఒప్పందం కోసం మూడు షరతులను నిర్ణయించారు. మొదటిది ఇస్లాంను స్వీకరించండి, రెండవది లేనిచో జిజియా చెల్లించండి, లేదా మూడవది మాతో యుద్ధం చేయండి. ఆపై మరల వారితో ఈ మూడు షరతులు కాదని మరే షరతుపై కూడ ఒప్పందం చేసుకోవద్దని కూడ చెప్పారు. ఫలితముగా మఖూఖస్ జిజియా చెల్లించుటకు సుముఖతను చూపారు. కాని ఇందుకు హర్కిల్‌తో అనుమతి తీసుకోవడం కోసం స్వయముగా మఖూఖసే హర్కిల్ వద్దకు వెళ్ళగా హర్కిల్ ఈ ఒప్పందాన్ని తిరస్కరించాడు. పైగా మఖూఖస్‌పై చాలా ఆగ్రహాన్ని చూపాడు. అతడిని శిక్షిస్తూ తన రాజ్యం నుండి బహిష్కరించాడు. బాబిలేవన్ కోటలను జయించడానికి చాలా ఆలస్యం అవుతున్నందున హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ తమ ప్రాణాలను దైవ మార్గంలో అర్పించుటకు సిద్ధముగా ఉన్నానని ప్రకటించుకున్నారు. అపై ఈ మార్గం ద్వారానే అల్లాహ్ తాలా ముసల్మానులకు విజయాన్ని చేకూర్చుననే నమ్మకాన్ని కూడ వ్యక్తపరుస్తూ ఖడ్గాన్ని చేత పట్టుకొని నిచ్చెన వేసుకోని కోట బురుజుపైకి ఎక్కారు. మరి కొందరు అనుచరులు కూడ వారికి తోడుగా నిలుస్తూ కోటను అధిరోహించారు. ఆపై అందరు కోటగోడపై నిలబడి గట్టిగా నినాదాలు చేయగా, క్రింది ఉన్నటు వంటి ఇస్లామీయ సైన్యం కూడ గట్టిగా నినాదాలు చేసింది. ఫలితముగా కోట నేలభాగం కదలినట్లు అయినది. ముసల్మానులు కోటలోకి ప్రవేశించారని భావించిన క్రైస్తవులు దిక్కుతోచని స్థితిలో నలువైపులకు పరుగెత్తసాగారు. హజ్రత్ జుబైర్ రజి కోట బురుజు నుండి క్రిందికి దిగి కోట ద్వారాలను తెరిచినారు. సైన్యం మొత్తం కోటలోకి చేరుకొని యుద్ధం చేసింది. అలా ఆ కోటను జయించారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి వారికి రోమన్ సైనికులు కొన్ని రోజులకు కావలసిన ఆహార సామాగ్రిని మాత్రమే తమ వెంట తీసుకవెళ్ళుతారు, బాబిలేవన్ కోటలో ఉన్న ధన ధాన్యా గారాలను గాని, ఆయుధాలను గాని ముట్టుకోవద్దు అనే నిబంధనల మేరకు అభయాన్ని ఇచ్చారు. ఎందుకనగా అవి ముసల్మానుల యుద్ధ సంపద. ఆ తరువాత హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి బాబిలేవన్ కోట గోపురాలను, ఎత్తైన, పటిష్టమైన గోడలను కూలగొట్టించారు. బాబిలేవన్ కోటలను జయించిన తరువాత ఇస్లామీయ సైన్యం ఈజిప్ట్‌కు చెందిన అనేక ప్రాంతాలను, కోటలను జయించారు. వాటిలో ప్రముఖమైనవి తర్‌నూత్, నఖ్వీస్, సల్తీస్, క్రేవన్ వంటివి గలవు.

ఇస్కిందరియాను ఏ విధముగా జయించారు అనే విషయాన్ని గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు. ఫస్తాత్‌ను జయించిన తరువాత హజ్రత్ ఉమర్ రజి ఇస్కిందరియాను జయించుటకు కూడ అనుమతినిచ్చారు. ఇస్కిందరియా మరియు ఫస్తాత్‌కు మధ్యలో ఉన్నటు వంటి క్రేవన్ ప్రాంతంలో భీకర యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో ముసల్మానులకు విజయం లభించగా ఇస్కిందరియా వరకు ఏ రోమన్ సైనికుడు కూడ ఎదురు నిలువలేక పోయారు. మఖూఖస్ జిజియా చెల్లించి ఒప్పందం చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. కాని రోమన్ సైన్యం అతనిపై ఒత్తిడిని పెంచింది. ఈ కారణం చేతనే మఖూఖస్ హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజికు ఒక సందేశాన్ని పంపించారు. సారంశమేమనగా, అతడు మరియు ఖబ్తీ తెగకు చెందిన వారు ఎవరు కూడ ముసల్మానులతో పోరాడుటకు సిద్ధముగా లేరు . కావున ఈ యుద్ధంలో తమకు ఎలాంటి హాని కల్గించకండి అని విన్నవించుకున్నాడు. కబ్తీలు ఈ యుద్ధం నుండి దూరముగా ఉండడమే గాకుండా, పరోక్షముగా ముసల్మానులకు సహాయాన్ని అందించారు. ఇస్కిందరియా ప్రాధాన్యత మనకు ఈ విషయము ద్వారనే తెలుస్తుంది. ఇస్కిందరియాను ముసల్మానులు జయించిన సందర్భములో ఇస్కిందరియా రాజధానిగా ఉండేది. ఖస్తన్‌తనియా తరువాత రోమన్ సామ్రాజ్యపు చక్రవర్తి అయినా బాజ్ నతీని ఈ నగరాన్ని రెండవ అతిపెద్ద నగరముగా భావించేవారు. ఇంకా చెప్పదలచినచో ప్రపంచంలోనే ఇది అతి పురాతనమైన వ్యాపార నగరం. కావున ఒకవేళ ఈ నగరాన్ని ముసల్మానులు జయించినచో తరువాత ఎలాంటి సంక్లిష్ట పరిస్థితులు తన సామ్రాజ్యానికి ఎదురవుతాయో అనే విషయం బాజ్‌నతీనికి బాగా తెలుసు. ఈ విపత్కర పరిస్థితుల దృష్ట్యా హర్కిల్ దిక్కుతోచని స్థితిలో "ఒకవేళ అరబ్‌లు ఇస్కిందరియాను జయించినచో రోమన్ సామ్రాజ్యం పతనమైనట్లే" అనే ఆందోళనను వ్యక్తపరిచాడు. ఇస్కిందరియాలో ముసల్మానులతో యుద్ధం చేయడానికి హర్కిల్ స్వయముగా రావడానికి సన్నాహాలు చేసుకున్నాడు, కాని అట్టి

సన్నాహాలు చేసుకుంటున్న తరుణంలోనే అతడు మరణించాడు. ఫలితముగా అతని కుమారుడు ఖస్తన్‌తీన్ చక్రవర్తిగా ఎన్నుకోబడ్డాడు. ఇస్కిందరియా తమ కోటల పరంగా, కట్టడాల పరంగా, చుట్టు ఉన్నటు వంటి పరిసరాల పరంగా, రక్షణ పరంగా ఒక ప్రత్యేకతను సంతరిం చుకున్నది. ఇస్కిందరియా ముట్టడి 9 నెలల వరకు కొనసాగింది. హజ్రత్ ఉమర్ రజి చాలా ఆందోళనకు గురైనారు. ఫలితముగా ఒక లేఖను వ్రాసారు. దాని సారంశమేమనగా, బహుశా మీరు అక్కడ ఉండి సుఖాలకు అలవాటు పడినట్లుఉన్నారు. లేనిచో విజయం చేకూరడానికి ఇన్ని రోజులు పట్టవు. ఈ సందేశాన్ని వినిపించడంతోపాటు జిహాద్‌ను గూర్చిన ప్రసంగాలు చేస్తూ, దాడులు చేయండి అని గలదు. హజ్రత్ ఉమర్ రజి లేఖను చదివి వినిపించిన తరువాత హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ రజిను పిలిపించారు. ఆపై పతాకమును వారికి అప్పగించారు. ఆపై ముసల్మానులు బలమైన దాడులు చేశారు. నగరాన్ని జయించారు. ఆపై వెంటనే హజ్రత్ అమర్ ఒక రాయబారిని మదీనాకు పంపుచూ, ఎంత వేగంగా వెళ్ళుటకు అవకాశం ఉన్నదో అంత వేగంగా వెళ్ళి అమీరుల్ మోమినీన్‌కు శుభవార్తను అందజేయుము అని తెలిపారు. రాయబారి ఒంటెపై ప్రయాణం చేస్తూ, మజిలీలను దాటుతూ మదీనా చేరుకున్నారు. అది మధ్యాహ్న సమయం కావున విశ్రాంతి తీసుకుంటు ఉంటారని భావించి ఆ రాయబారి నేరుగా అమీరుల్ మోమినీన్ వద్దకు వెళ్ళడానికి బదులుగా మస్జిదే నబ్వీవైపు వెళ్ళసాగాడు. దైవికముగా హజ్రత్ ఉమర్ రజి సేవకురాలు అటుగా వస్తుంది. కావున రాయబారిని ఎవరు నీవు? ఎక్కడి నుండి వస్తున్నావు? అని అడిగింది. అందుకు అతడు నేను ఇస్కిందరియా నుండి వస్తున్నాను అని సమాధానం ఇచ్చాడు. ఆ సేవకురాలు వెంటనే ఆ సమాచారాన్ని హజ్రత్ ఉమర్ రజికు తెల్పి మరల తిరిగి వచ్చి అమీరుల్ మోమినీన్ పిలుస్తున్నారు రండి అని అతనిని తీసుక వెళ్ళింది. హజ్రత్ ఉమర్ రజి ఎదురు చూడకుండానే స్వయముగా బయటికి రావడం కోసం తమ దుప్పటిని సరిచేసుకుంటున్నారు. అంతలోనే రాయబారి చేరుకున్నాడు. విజయ వార్తను వినగానే హజ్రత్ఉమర్ రజి నేలపై సజ్దా చేస్తూ దేవునికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపై వారు మస్జిద్‌కు చేరుకొని అందరిని ఏకం చేయడం కోసం ప్రకటన చేయించారు. ఆ ప్రకటన వినగానే మదీనా వాసులందరు ఏకమయ్యారు. రాయబారి అందరి ముందు విజయవార్తను, పరిస్థితులనుగూర్చి వివరించాడు. ఆ తరువాత రాయబారి హజ్రత్ ఉమర్ రజితో కలసి వారి ఇంటికి వెళ్ళారు. అతనికి భోజన ఏర్పాట్లు చేయడమైనది. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి మరల ఆ రాయబారితో నీవు నేరుగా నా వద్దకు ఎందుకు రాలేదు? అని ప్రశ్నించారు. అందుకు అతడు బహుశా మీరువిశ్రాంతి తీసుకుంటున్నారని నేను భావించాను అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి నీవు నా గురించి ఇలా ఎలా ఆలోచించ గలిగావు?. ఒకవేళ నేను పగటి వేళలో విశ్రాంతి తీసుకున్నచో మరి ఖిలాఫత్ బాధ్యతలను ఎవరు చక్కదిద్దుతారు?.

ఇస్కిందరియాను జయించడంతో మొత్తం ఈజిప్ట్ జయించబడింది. ఆ యుద్ధాలలో అధికులు ఖైదీలుగా పట్టుబడ్డారు. హజ్రత్ ఉమర్ ఖైదీల విషయంను గూర్చి హజ్రత్ అమర్ రజి ఒక లేఖ ద్వారా కొన్ని సూచనలు పంపారు. ఖైదీలందరిని పిలిపించి " ఒకవేళ మీరు కోరుకున్నచో ఇస్లాంను స్వీకరించవచ్చును లేదా మీ మతాన్నే మీరు అవలంభించుకోవచ్చును. ఒకవేళ ఇస్లాంను స్వీకరించినచో ముసల్మానులకు కల్పించబడిన హక్కులన్ని మీకు కూడ కల్పించబడును. లేనిచో మీరు జిజియాను చెల్లించవలసి ఉంటుంది. ఈ జిజియాను సామంత రాజ్యాల ప్రజల నుండి సేకరించడం జరుగుతుంది" అని వారికి తెల్పండి. హజ్రత్ ఉమర్ రజి ఆదేశాలను ఖైదీలందరికి వినిపించగా, అనేక మంది ఖైదీలు ఇస్లాంను స్వీకరించారు. మిగిలిన వారందరు వారి వారి మతాచారాలకే కట్టుబడి ఉన్నారు. ఎవరైన ఇస్లాంను స్వీకరిస్తున్నట్లు ప్రకటించుకున్నచో ముసల్మానులు అల్లాహ్ అక్బర్ అని నినాదించేవారు. ఎవరైన క్రైస్తవానికే కట్టుబడి ఉంటామని ప్రకటించినచో క్రైస్తవులు వారికి అభినందనలు తెలిపేవారు. ముసల్మానులు వారి పట్ల చింతించేవారు.

ముసల్మానులు ఇస్కిందరియా గ్రంథాలయమును కాల్చివేసినట్లుగా వ్యతిరేకులు ఆరోపణలు చేస్తుంటారు. దీని వాస్తవమేమిటి. ఇస్కిందరియాను జయించిన తరుణంలో వ్యతిరేకులు ప్రత్యేకించి క్రైస్తవ రచయితలు " ఇస్కిందరియాలో ఉన్నటు వంటి అతి పెద్ద గ్రంథాలయాన్ని కాల్చివేయమని హజ్రత్ ఉమర్ రజి ఆదేశాలు జారి చేశారని" ఒక పెద్ద ఆరోపణలు చేస్తుంటారు. పైగా ఈ ఆరోపణలతో నవూజ్ బిల్లాహ్ ముసల్మానులు విద్యా, విజ్ఞానానికి ఎంత పెద్ద శత్రువులో చూడండి అనే భావనలను ప్రజలలో కల్పించడానికి ప్రయత్నిస్తుంటారు. అంతేగా ఇస్కిందరియాలోని గ్రంథాలయాన్ని కాల్చివేయగా అది నిరంతరంగా సుమారు 6 నెలల పాటు కాలిపోతూనే ఉన్నదని కూడ ప్రచారం చేస్తుంటారు. వాస్తవంగా చూసినచో ఇది మేథస్సు పరంగా మరియు ఆలోచనల పరంగా అసత్యమని, కట్టుకథ అని, తప్పుడు ప్రచారమనే తెలుస్తుంది. ఎందుకనగా ఏజాతికి వారి దేవుడు, మరియు వారి సన్మార్గులైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తలబుల్ ఇల్మ్ ఫరీజతున్ అలా కుల్లి ముస్లిమి అనగా విద్యను అభ్యసించడం ప్రతి ముస్లిం వ్యక్తి బాధ్యత అని ఆదేశించబడినవారిపై అదే విధముగా ఉతులుబూల్ ఇల్మి వలై బిస్సిని అనగా చైనాకు వెళ్ళవలసి వచ్చిన కూడ వెళ్ళి విద్యను అభ్యసించండి అని హితోపదేశం చేయబడిన వారిపై, అదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో విద్య, విజ్ఞానం, అవగాహన, ఆలోచనలను గూర్చి అనేక ఆదేశాలు గలవారిపై గ్రంథాలయాలన్ని కాల్చివేశారని ఆరోపణలు చేయడం బుద్దిరహితం, జ్ఞానరహితం అనబడుతుంది. అంతేగాకుండా అనేక మంది పరిశోధకులు వారిలో క్రైస్తవులు, యూరోపియన్‌లు కూడ ఉన్నారు. వారందరు ఈ ఆరోపణలను ఖండిస్తున్నారు. పైగా ఇస్కిందరియాలో గ్రంథాలయాన్ని కాల్చివేయు కథనం పూర్తిగా అస్యతమైనదని, నిరాధారణమైనదని, కల్పితమైనదని కూడ నిరూపించారు. ఈ క్రమంలోనే ఈజిప్ట్‌కు చెందిన ఒక విద్యావేత్త ముహమ్మద్ రజా గారు తమ రచన అయినా సీరత్ ఉమర్ ఫారూఖ్ లో ఈ అంశాన్ని ఈ విధముగా పేర్కొన్నారు. ఇస్కిందరియాలో గ్రంథాలయాన్ని కాల్చివేసినట్లుగా ఆరోపణలు చేస్తుంటారు. ఈ ఆరోపణతో కూడిన ప్రస్తావనను మొదట అబుల్ ఫరజ్ మలతి చేశారు. వారు ఈ అంశాన్ని ముఖ్తసర్ దోవల్ అనే చారిత్రక గ్రంథము నుండి సేకరించారు. ఈ గ్రంథరచయిత క్రి.శ 1226లో జన్మించాడు. మరియు క్రి.శ 1286లో మృతి చెందాడు. అతడు ఈ విధముగా వ్రాసాడు. ఇస్కిందరియాను జయించిన సమయంలో ఖత్బీ ఫాద్రి అయినా యోహన్న నహవి అనే వ్యక్తి ఇస్లాంను స్వీకరించినందున యహ్యా అనే పేరుతో ప్రముఖుడైనాడు. మతపరంగా ఇతడు క్రైస్తవంలోని యాకూబియా తెగకు చెందినవాడు. తరువాత కాలంలో ఇతడు త్రైత్రిక సిద్ధాంతను వీడినాడు. అతడు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజిను ఖజాయినే ములూకియ్యత్ గ్రంథాలయానికి చెందిన విజ్ఞాన పూరిత గ్రంథాలను ఇవ్వమని కోరాడు. అందుకు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి హజ్రత్ ఉమర్ రజి అనుమతి లభించిన తరువాతనే ఇస్తాను అని సమాధానం ఇచ్చారు. ఇది పూర్తిగా అసత్య కథనము. అయినా కూడ మీ అవగాహన కొరకు మరియు ఆరోపణలను ఖండించడం కొరకు తెల్పుచున్నాను. హజ్రత్ ఉమర్ రజి ఇలా సమాధానం ఇచ్చారు. ఏ పుస్తకాలనైతే కావాలని కోరినారో వాటిలో తెల్పబడిన అంశాలు ఒకవేళ అల్లాహ్ తాలా అనుగ్రహించిన గ్రంథములో ఉన్నచో అల్లాహ్ తాలా మనకు అనుగ్రహించిన గ్రంథమే మనకు సరిపోతుంది. అప్పుడు మనకు అలాంటి పుస్తకాలను గూర్చిన అవసరమే ఉండదు. ఒకవేళ ఆయా అంశాలు దైవ గ్రంథానికి వ్యతిరేకముగా ఉన్నచో మనకు అట్టి పుస్తకాల అవసరం ఏమాత్రం ఉండదు. కావున అలాంటి పుస్తకాలను మీరు పారేయండి. ఈ సమాధానం తరువాత హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఇస్కిందరియాలోని గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలించి చూశారు. ఆ తరువాత వాటిని పెద్ద పెద్ద భట్టీలలో వేసి కాల్చివేశారు. ఇలా ఆ పుస్తకాలు 6 నెలల సమయంలో కాల్చబడ్డాయి. ఈ కథనానికి చెందిన విషయం తారీఖే తబ్రీలోగాని, ఇబ్నే అసీర్‌లోగాని, యాకూబీ, ఖందీ, ఇబ్నే అబ్దుల్ హకమ్, బిలాదీలోగాని, ఇబ్నే ఖుల్దూన్‌లోగాని ఎక్కడ మనకు కనిపించదు. కేవలం అబూల్ ఫర్జ్‌లో మాత్రమే అది కూడ 13వ శతాబ్ధంలో 7వ శతాబ్ధానికి చెందిన కథనాన్ని ఎలాంటి కథకుడి ప్రస్తావన లేకుండా పేర్కొవడం జరిగింది.

ప్రొఫేసర్ బిట్లర్ యుహన్నా నహ్వీని గూర్చి పరిశోధనలు జరిపి ఈ విధముగా వ్రాసారు. క్రీ.శ 642వ సం॥లో గ్రంథాలయానికి నిప్పు పెట్టిన సందర్భములో ఈ వ్యక్తి ప్రాణాలతోనే లేడు. అదే విధముగా బ్రిటానియాకు చెందిన ప్రముఖ సంస్థ అసలు యుహన్నా 5వ శతాబ్దపు చివరిలో మరియు 6వ శతాబ్దాపు ప్రారంభ కాలనికి చెందినవాడని పేర్కొన్నారు. అంతేగాకుండా ఈజిప్ట్ 7వ శతాబ్దంలో జయించబడింది. ఈ విధముగా చూసినచో ప్రొఫేసర్ బిట్లర్ నిజాన్నే వ్రాసారు. అప్పటి వరకు యుహన్నా మృతి చెందినాడు. ఒక ఎవరినైతే ఆధారముగా చూపుతూ ఈ ఆరోపణను చేయడం ప్రారంభించారో తప్పుడు పద్ధతిలో ఆరోపణలు చేశారు. అతడు కూడ ముందుగానే చనిపోవడం జరిగింది. అదే విధముగా డాక్టర్ హసన్ ఇబ్రాహీం ప్రొఫేసర్ ఇస్మాయిల్‌ను ఆధారం చేసుకొని తారీఖ్ అమర్ బిన్ ఆస్ అనే సంచికలో ఈ విధముగా వ్రాసారు. ఆ కాలంలో ఇస్కిందరియాలో పుస్క బంధాగారము అనగా గ్రంథాలయమే లేకుండెను. ఎందుకనగా ఆ గ్రంథాలయానికి చెందిన రెండు భాగాలలో ఒక భాగాన్ని యూలీస్ ఖైసర్ జూలీస్ ఖైసర్ జూలీస్ సీజర్ సైన్యాలు ఏ కారణం లేకుండానే ఆలోచన రహితముగా క్రీ.శ 47వ సంవత్సరంలోనే కాల్చివేశారు. దాని రెండవ భాగాన్ని కూడ అదే విధముగా నాశనం చేశారు. ఈ ఘటన తియోఫిల్ ఫాద్రి ఆదేశానుసారం 4వ శతాబ్దంలో సంభవించినది.

ప్రొఫేసర్ బిట్లర్ మరల ఇలా వ్రాసాడు. అబుల్ ఫర్జ్ కథనము చారిత్రక పుటలలో కేవలం ఒక కల్పితమైన వ్యక్తిత్వం. హాస్యప్రదమైన పాత్ర. ఒకవేళ గ్రంథాలయాన్ని కాల్చివేయ దలచినచో అతి తక్కువ సమయంలోనే కాల్చివేయవచ్చును. ఒకవేళ 6 నెలల కాలంలో ఆ గ్రంథాలయాన్ని కాల్చివేసినచో చాలా పుస్తకాలు దొంగిలించబడవచ్చును. ఏదేని సామాగ్రిని నాశనం చేసినట్లు అరబ్‌ల చరిత్రలోనే లేదు. ఘబన్ ఇలా వ్రాసారు. ఇస్లామీయ బోధనలు ఈ కథనాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఎందుకనగా ఇస్లాం బోధనలను చూసినచో యుద్ధంలో కూడ యూదులకు, క్రైస్తవులకు ఇవ్వబడిన గ్రంథాలను కాల్చివేయడానికి అనుమతి లేదు. ఇక మిగితా విషయాన్ని చూసినచో విద్య, తత్వజ్ఞానం, కవితలు, ధార్మిక గ్రంథాలు కాకుండా ఇతర విజ్ఞాన గ్రంథాల నుండి కూడ ప్రయోజనాన్ని పొందవచ్చునని ఇస్లాం అనుమతినిచ్చింది. ముసల్మానులు విజయం సాధించిన ప్రాంతాలలో గల చర్చీలు మరియు వారి ఇతర సామాగ్రిలకు ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేదు. పైగా వారికి జిజియా చెల్లించు ప్రజలకు కూడ మతస్వాతంత్రతను కల్పించారు. ఇలాంటి సందర్భాలలో అమీరుల్ మోమినీన్ ఒక గ్రంథాలయాన్ని తగలబెట్టమని ఆదేశించారనడం నిజానికి మూర్ఖత్వమనబడుతుంది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి రచించిన తస్దీఖ్ బరాహీనే అహ్మదియ్య పుస్తకములో ఈ ఆరోపణను ప్రస్తావించుతూ అందుకు సమాధానంను ఈ విధముగా ఇచ్చారు. ముందుగా వారు ఆరోపణను తెల్పుచూ ఇలా వ్రాసారు. ఫిలోనోస్ హకీం మరియు ఫాజిల్ అజల్ విన్నపం మేరకు సైన్యాధ్యక్షుడైన అమర్ అట్టి గ్రంథాలయమును గూర్చి అమీరుల్ మోమినీన్ రెండవ ఖలీఫాగారిని అడిగి తెలుసుకోగా అందుకు ఖలీఫా గారు వెంటనే ఆ గ్రంథాలయాన్ని తగలబెట్టండి అని ఆదేశించారు. అలా 6 నెలల పాటు ఆ గ్రంథాలయము కాలిపోతూనే ఉన్నది. మరల సమాధానంను తెల్పుచూ ఈ విధముగా వ్రాసారు. ఈ ఆరోపణ కేవలం ఫాద్రీలు అసూయతో చేసిన ఆరోపణ. వాస్తవానికి ఇలాంటిది ఏమి జరుగలేదు. ఒకవేళ పాఠకులు ఆలోచించి చూసినచో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ గారు తెల్పుచున్నారు. ఒకవేళ ఇస్లాం చరిత్రకు ఇలాంటి అలవాట్లు ఉన్నచో ముసల్మానులు మరియు ఖలీఫ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు కూడ వారి ఖిలాఫత్ కాలంలో యూదుల మరియు క్రైస్తవులు ధార్మిక గ్రంథాలను కూడ తగలబెట్టించేవారు. ఎందుకనగా ఆ మతాల వారు మరియు వారి పవిత్ర గ్రంథాలే ఇస్లాం మతానికి భిన్నమైనవిగా ఉన్నాయి. ఆ తరువాత నక్షత్రాలను ఆరాధించేవారిపై కూడ ఇస్లాం ఆధిక్యతను చాటుకున్నది. కాని ఏ చరిత్ర కూడ ముసల్మానులు వారి గ్రంథాలను తగలబెట్టినట్లుగా ఎక్కడ పేర్కొనలేదు. ఒకవేళ ఇలా తగలబెట్టడం ముసల్మానులు మరియు ముసల్మానుల ఖలీఫాలకు అలవాటు అయినచో, ఈ అలవాటును ఇస్లాం పెంచి పోషించినచో అందుకు గల కారణాలు కూడ ఇస్లాంలో తెల్పబడి ఉంటాయి. ఈ విషయంలో ఇస్లాంకు ఎలాంటి ఆటంకమే లేదు. మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ ఇలా తెల్పినారు. రెండవ విషయమేమనగా, ఒకవేళ ధార్మిక గ్రంథాలను తగలబెట్టడం ఇస్లామీయ చక్రవర్తుల మరియు ముసల్మానుల అలవాటుగా భావించినచో యూనాని తత్వం, యూనాని వైద్య, యూనాని విద్యలను అరబ్ భాషలలోకి ఎందుకు అనువాదించారు. మూడవ విషయమేమనగా ఒకవేళ పుస్తకాలను తగలబెట్టడం ముసల్మానుల అలవాటు అయినచో బరాహీనే అహ్మదియ్యను వ్యతిరేకించేవారికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి సమాధానంను ఇస్తున్నారు. ఇందుకు తమ దేశంలో ఏదేని ఉదాహరణను చూపించాలి. ఇందుకోసం వారు సముద్రాలను దాటి ఇస్కిందరియా వరకు వెళ్ళవలసి అవసరం ఎందుకు వచ్చింది. మరల ఇలా వ్రాసారు. భారతదేశంలో ఎన్ని పుస్తకాలను తగలబెట్టారు. నాలుగవ విషయమేమనగా ముసల్మానులు సుమారుగా 700ల సంవత్సరాల పాటు భారతదేశాన్ని పాలించారు. ఈ మధ్య కాలంలో భగవత్ గీతా, రామయణం, మహాభారతం వంటి మరియు వాటికి అనుబంధమైన పురణాలు, ఉపనిషత్తులు మొ॥ ప్రముఖ గ్రంథాలెన్నో ఉన్నాయి. నేటి వరకు కూడ వీటిని ధార్మిక గ్రంథాలని, పవిత్ర పుస్తకాలని భావిస్తుంటారు. వీటిలో వేటిని తగలబెట్టినట్లుగా ఇప్పటి వరకు ఏ మాట కూడ చెవులకు వినిపించలేదు. పైగా చెప్పదలచినచో ఆయా గ్రంథాలలో కొన్నింటిని అనువాదం కూడ చేసుకున్నారు. ఆశ్చర్యకరమైన విషయమేమనగా ముసల్మానులు తమ పుస్తకాలను తగలబెట్టరని హిందువులు ఎందుకు అర్థం చేసుకోలేదు. కొంచం నిజాయితితో ఆలోచించండి.

తస్దీఖ్ బరాహీనే అహ్మదియ్యలో ఈ ఆరోపణకు సమాధానం క్రింద హజ్రత్ మౌలాన అబ్దుల్ కరీం గారు ఒక నోట్‌ను వారు ఇలా వ్రాసారు. ఈ అంశంపై సరైన పరిశోధన చేయనందున వాస్తవం అప్పటి వరకు వెలుగులోకి రాలేదు. అందుకే ముసల్మానులకు ఈ ఆరోపణను అంటగట్టారు. కాని నేడు సత్యస్వభావం గలవారు, నిజాన్ని ఇష్టపడేవారు ఇలాంటి ఆరోపణలను ముసల్మానులకు అంటగట్టరు. ఈ ఆరోపణలు చేయడానికి గల కారణం ఒకటి అసూయ అయితే మరొకటి అజ్ఞానం. ఆ కాలంలో ఈ ఆరోపణను వ్రాస్తున్నటు వంటి వ్యక్తి వద్ద కూడ ఎలాంటి ఖచ్చితమైన ఆధారము లేదు. అనగా ఈ కథనాన్ని తెల్పునట్టి ఇద్దరు రచయితలు ఆ ఘటన జరిగిన 580 సంవత్సరాలకు జన్మించారు. వారి వద్ద వారి పూర్వికులకు చెందిన ఎలాంటి ఆధారములు లేవు. ఇస్కిందరియా గ్రంథాలయమును గూర్చి చాలా పరిశోధనలు చేసి, అనేక గ్రంథాలను రచించిన సేయింట్ కరాయే ఈ ఘటనను పూర్తి అవాస్తవమైన ఘటనగా నిర్ధారించారు. ఈ పుస్తకాలను జూలీస్ సీజర్ యుద్ధ సమయంలో తగలబెట్టాడు. ఈ విషయాన్ని లైఫ్ ఆఫ్ సీజర్‌లో పిలోటాది ఈ విధముగా వ్రాసాడు. జూలీస్ సీజర్ ఎక్కడ శత్రువులకు దొరికిపోతానో అనే భయంతో తన నౌకలకు నిప్పు అంటించాడు. ఆ మంటలే నెమ్మది నెమ్మదిగా విస్తరించి ఇస్కిందరియాలోని ప్రముఖ గ్రంథాలయాన్ని కూడ కాల్చిబుడిదను చేశాయి.

హెడన్ తన పుస్తకం డిక్షనరి ఆఫ్ డిటస్ రేలిటింగ్ టూ ఆల్ ఏజజ్ లో పై తప్పుడు కథనాన్ని ప్రస్తావించుతూ తన పరిశోధనను నోట్ రూపంలో పేర్కొన్నాడు. వారు ఇలా వ్రాసారు. ఈ ఘటన అనగా ఒకవేళ ఇస్లాం బోధనలకు భిన్నముగా ఉన్నచో ఆయా గ్రంథాలను తగలబెట్టమని హజ్రత్ ఉమర్ రజి ఆదేశాలు ఇవ్వడం ముసల్మానులు అంగీకరించక పోవడం అనేది పూర్తిగా అనుమానసప్థమైనది. ఈ ఘటనను కొందరు ఇస్కిందరియాకు చెందిన బిషఫ్ థోప్లిస్‌తో ముడిపెట్టారు. ఈ ఘటన క్రి.శ 391వ సం॥లో జరిగిందని పేర్కొన్నారు. మరికొందరు ఈ ఘటనను కార్డినల్ జేమ్జ్స్‌కు అంటగంటారు. ఆపై ఈ ఘటన క్రి.శ 1500ల సం॥లో జరిగిందని పేర్కొన్నారు. మరల వారు ఇలా వ్రాసారు. మన ప్రముఖ పరిశోదకుడు డాక్టర్ లైట్నర్ తన పుస్తకం సునైనుల్ ఇస్లాంలో ఈ తప్పుడు కథనాన్ని సరైనదిగా పేర్కొన్నారు. విచారకరమైన విషయమేమనగా డాక్టర్ గారికి తన పరిశోధనలు తప్పుడు ఫలితాలనిచ్చాయి.

జాన్ విలియం డ్రేపిర్ గారు తమ ప్రముఖ పుస్తకంలో ముందుగా ఈ కథనమును తప్పుడు ఉల్లేఖుల ఆధారంగా సేకరించారు. కాని

తరువాత ఆ కథనాన్ని అసత్యమైనదిగా నిర్ధారించారు. ఈ క్రమంలోనే మరల వారు ఇలా వ్రాసారు. వాస్తవానికి ఈ గ్రంథాలయపు పుస్తకాలు జైన్‌సీజర్ చేసిన యుద్ధ సమయంలో కాలిపోయాయి. ఇప్పుడు ఆ కథనాలను నిరాధారమైనవిగా, ప్రభావ రహితమైనవిగా, కేవలం గాథలుగా చెప్పుకోబడ్డాయని పూర్తి నమ్మకంతో చెప్పవచ్చును. ఒకవేళ ఏడ్వవలసి వచ్చినచో అది ఈ క్రింది ఘటన విషయంలో ఏడ్వవలెను. ఒకవేళ ఏదేని విషయంలో ఏడ్వవలసి ఉన్నచో అది ఈ సత్య సంఘటన విషయంలో ఏడ్వవలెను. విద్వేషంతో నిండియున్న కార్డినల్ జేమేనజ్ 80వేల అరబి పుస్తకాలను అది కూడ పెన్నులతో వ్రాసినవి గిర్నాదా మైదానంలో నిప్పుపెట్టి తగలబెట్టాడు. వాటిని నామరూపాలు లేకుండా చేశాడు. ముసల్మానుల నుండి స్పేయిన్‌ను ఆక్రమించుకున్నప్పుడు మరల క్రైస్తవులు ఆధీనపర్చుకున్నప్పుడు అక్కడి గిర్నాదా గ్రంథాలయానికి చెందిన 80వేల పుస్తకాలను తగలబెట్టారు. ఇక్కడ ఏడ్వవలసిన స్థితి. ఇస్లాంపై ఆరోపణలు చేయడానికి బదులుగా ఇక్కడ ఏడ్చినచో బాగుటుంది. ఇందుకోసం కాన్ఫ్లిక్ట్ బిట్‌వీన్ రిలిజీయన్ అండ్ సైన్స్ అనే పుస్తకాన్ని చూసినచో అందులో గ్రంథాలయాన్ని ఎవరు తగలబెట్టారు? ఎవరిపై ఆరోపణలు చేస్తున్నారు? అనే సాక్ష్యాధారాలు ఉన్నాయి.

బర్ఖా మరియు తరాబ్లిస్ మొ॥ విజయాలు. ఈజిప్ట్‌ను జయించిన తరువాత అక్కడ శాంతి భద్రతలను నెలకొల్పి అమర్ బిన్ ఆస్ రజి పశ్చిమ దిశవైపు ముందుకు సాగారు. తద్వారా విజయాలు సాధించిన ప్రాంతాలకు ఎలాంటి ఆపదలు తలెత్తకూడదని భావించారు. ఎందుకనగా బర్ఖా మరియు తరాబ్లిస్ ప్రాంతాల కోటలలో కొందరు రోమన్ సైనికులు తల దాచుకున్నారు. ఒకవేళ వారికి అవకాశం లభించినచో వారు బయటికి వచ్చి ప్రజలను ముసల్మానులకు వ్యతిరేకముగా రెచ్చగొట్టినచో ఈజిప్ట్‌లో ముసల్మానులపై దాడి చేయవచ్చును. ఇస్కిందరియా మరియు మరాకిష్ ప్రాంతాల మధ్యలో ఉన్న నగర ప్రాంతాన్ని బర్ఖా ప్రాంతమని అంటారు. ఈ ప్రాంతంలో అనేక నగరాలు, గ్రామాలు ఉన్నాయి. కావున అమర్ బిన్ ఆస్ రజి హిజ్రి 22వ సంవత్సరంలో తమ సైన్యాన్ని తీసుకొని బర్ఖావైపు బయలుదేరినారు. ఇస్కిందరియా నుండి బర్ఖా వరకు ఉన్నటు వంటి మార్గం ఎంతో పచ్చదనం, అహర్లదముగా, చాలా ఎక్కువ జనాబాతో ఉన్నది. అందుకే వారు అక్కడి చేరుకునే వరకు శత్రువుల వ్యూహాన్ని గూర్చి ఎలాంటి సమాచారం లభించలేదు. వారు బర్ఖా చేరుకున్న తరువాత అక్కడి ప్రజలు జిజియా చెల్లించు ఒప్పందంతో సంధిని కుదుర్చుకున్నారు. ఆ తరువాత వర్కా ప్రజలు కూడ ఈజిప్ట్ గవర్నర్ వద్దకు స్వయముగా వెళ్ళితమ ఖరాజ్ (ఆదాయ పన్నుల)ను చెల్లించి వచ్చారు. వారి వద్దకు ముసల్మానులలో ఏ ఒక్కరు కూడ చేరుకోవలసిన అవసరం రాలేదు. వీరు పశ్చిమ దిశలోనే అందరి కంటే చాలా సాధారణముగా ఉండేవారు. వారి మధ్యలో ఎలాంటి అల్లరులు, అలజడులు లేకుండెను. అమర్ బిన్ ఆస్ ఇక్కడి నుండి బయలు దేరి రక్షణతో మరియు బలమైన కోటలతో కూడిన తరాబ్లిస్ నగరం వైపు ముందుకు వెళ్ళారు. అక్కడ రోమన్ సైన్యం చాలా అధిక సంఖ్యలో ఏకం చేయబడి యున్నది. ముసల్మానుల రాకను గూర్చి తెలియగానే వారు వెంటనే కోటలలోకి వెళ్ళి కోట ద్వారాలను మూసుకున్నారు. ఆపై తప్పని పరిస్థితులలో ముసల్మానుల ముట్టడిని భరించసాగారు. ఈ ముట్టడి ఒక నెల వరకు కొనసాగింది. కాని ముసల్మానులకు ఎలాంటి విజయం లభించలేదు. తరాబ్లిస్ వెనుక వైపు నగరానికి ఆనుకొని ఒక సముద్రం ప్రవహిస్తున్నది. సముద్రం మరియు నగరం మధ్యలో ఎలాంటి అడ్డు గోడలు లేకుండెను. ముసల్మానుల ఒక బృందానికి ఈ రహస్యం తెలిసిపోయింది. కావున వారు వెనుక భాగం నుండి సముద్ర మార్గం ద్వారా నగరంలోకి ప్రవేశించారు. వారు ఎంతో గట్టిగా నినాదాలను నినాదించారు. ఇప్పుడు ఎదురుగా ఉన్న సైన్యం నుండి తప్పించుకోవడానికి కోటలో ఉన్న ప్రజలకు తమ తమ పడవల ద్వారా సముద్ర మార్గం గుండా పారిపోవడం తప్ప మరో మార్గం లేకుండెను. వారు వెనుకకు పరుగెత్తడం ప్రారంభించగానే వెనుక భాగం నుండి అమర్ బిన్ ఆస్ రజి వారిపై దాడి చేశారు. వారిలో అనేక మందిని హతమార్చారు. తమ తమ పడవల ద్వారా పారిపోయిన వారు ప్రాణాలు దక్కించుకున్నారు. నగరంలో ఉన్నటు వంటి సామాగ్రి, సంపదలను ముసల్మానులు యుద్ధ సంపదగా సేకరించారు. తరాబ్లిస్‌ను జయించిన తరువాత అమర్ బిన్ ఆస్ రజి తమ సైన్యాన్ని తీసుకొని ఆ నగరానికి చుట్టు ప్రక్కల ఉన్నటు ప్రాంతాల వైపు బయలు దేరినారు. వారు పశ్చిమ దిశలో ఉన్న ప్రాంతాలన్నింటిని జయించి తియోనుస్ మరియు ఆఫ్రికాల వైపు బయలుదేరాలని నిశ్చయించు కున్నారు. ఈ క్రమంలోనే వారు సయ్యదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజికు ఒక లేఖ వ్రాసారు. కాని హజ్రత్ ఉమర్ రజి సైన్యాన్ని నూతన ప్రాంతాలకు యుద్ధం కోసం పంపించడానికి వెనుకా ముందు ఆలోచించేవారు. ప్రత్యేకించి ఈ పరిస్థితులలో అనగా సిరియా నుండి తరాబ్లిస్ వరకు చాలా వేగంగా ఆయా ప్రాంతాలను జయించినప్పటికి జయించిన ప్రాంతాలలో ఇంకా సంతృప్తి కరమైన పరిస్థితులు నెలకొనలేదు. అందుకే వారు రజి ఇస్లామీయ సైన్యాన్ని తరాబ్లిస్ నగరంలోనే వేచి చూడమని ఆదేశాలు జారి చేశారు. హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజి ఖిలాఫత్ కాలంలో ఇస్లామీయ సామ్రాజ్యం సుదూర ప్రాంతాల సరిహద్దుల వరకు చేరుకున్నది. ఈ ఇస్లామీయ సామ్రాజ్యం తూర్పున జీహూన్ మరియు సింధ్ నదుల నుండి ప్రారంభించి పశ్చిమాన ఆఫ్రికాకు చెందిన ఎడారుల వరకు, మరియు ఉత్తరాన ఆసియా కోచక్ పర్వతాల మరియు ఆర్మీనియా నుండి ప్రారంభించి దక్షిణ దిశలో ఉన్నటు వంటి కాహిల్ సముద్రము మరియు నౌబ వరకు ఒక సువిశాల సామ్రాజ్యముగా ప్రపంచములో చిత్రపటమును కల్గియున్నది. నౌబ కూడ ఈజిప్ట్‌కు దక్షిణ దిశలో ఉన్నటు వంటి ప్రాంతం. ఈ ప్రాంతం చాలా విశాలముగా, పొడువుగా ఉన్నది. ఈ ప్రాంతంలో అనేక తెగలకు, అనేక మతాలకు, ధర్మాలకు, సాంప్రదాయాలకు చెందినవారు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అనగా ఇస్లామీయ అధికారం కేవలం ఈజిప్ట్‌లోనే గాకుండా అనేక తెగలు, జాతులు, మతాలు మరియు సాంప్రదాయాలు కల్గిన ఈ ప్రాంతమంతయు మరియు అక్కడి ప్రజలందరు ఇస్లామీయ న్యాయబద్ధమైన మరియు కరుణా స్వభావమైన పాలనలో ఎంతో సుఖసంతోషాలతో జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఇస్లాం ధర్మము తమ సిద్ధాంతాలకు, ప్రార్థనలకు, సంస్కృతి, సంప్రదాయాలకు భిన్నముగా ఉన్నటు వంటి శత్రువులకు వేలాది భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికి కూడ ఈ ప్రపంచంలోనే అన్ని రకాల హక్కులను కల్పించింది. వారి జీవితాలను పూర్తిగా గౌరవించినది.

యుద్ధాలు జరుగుచున్న తరుణంలో ముసల్మానులు ఏ విధముగా ప్రార్థనలు చేసేవారు అనే విషయాన్ని గూర్చి తెల్పుచూ హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు. ప్రపంచంలో ప్రతి ఒక్కటి కొద్ది కొద్దిగా అభివృద్ధి సాదిస్తుంది. పెద్ద పెద్ద పనులు కూడ ఒక్కసారిగా పూర్తిగావించబడవు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ ముసల్మానులందరు తహజ్జుద్ సల్పేవారు కాదు. కాని నెమ్మది నెమ్మదిగా వారికి అలవాటు పడింది. అలా చివరికి హజ్రత్ ఉమర్ రజి కాలం ముసల్మానులందరు యుద్ధ సమయాలలో కూడ తహజ్జుద్ నమాజ్‌ను చదివేవారు. కాని యుద్ధ సమయంలో అప్పుడప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తహజ్జుద్ నమాజ్‌ను చదివేవారు కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ కాలంలో కూడ రాత్రి వేళ తహజ్జుద్‌కు మేల్కొనేవారు కావచ్చును. కాని అప్పుడప్పుడు

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ అశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

వారు (స) తహాజ్జుద్ చదివేవారు కాదని తెలుపే ఆధారాలు కూడ ఉన్నాయి. కాని హజ్రత్ ఉమర్ రజి కాలం ముసల్మానులు యుద్ధ సమయంలో కూడ రాత్రి వేళలో మేల్కొని తహాజ్జుద్ నమాజ్ చదివేవారు. ఎంతగా అనగా ఒకరాత్రి హర్మిల్ ముసల్మానులపై అకస్మత్తుగా దాడి చేసి రక్త పాతంను సృష్టించాలని నిశ్చయించుకున్నాడు. ఈ విషయంలో చాలా పెద్ద చర్చయే జరిగింది. చివరికి రక్త పాతం సృష్టించకూడదనే నిర్ణయానికే వచ్చారు. ఎందుకనగా ముసల్మానులు రాత్రి వేళ నిద్రించరని, తహాజ్జుద్‌నమాజ్ చదువుతుంటారని తెలుసుకున్నారు. ఇది కూడ ప్రగతికి సూచికమే. ప్రారంభకాలంలో ఈ సూచిక మనకు కనిపించదు. ప్రారంభ కాలంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తహాజ్జుద్ నమాజ్ వైపు ప్రత్యేకమైన శ్రద్ధను కల్పిస్తూ ముసల్మానులను ప్రోత్సహించేవారు. కాని తరువాత కాలంలో నెమ్మది నెమ్మదిగా బలహీనులు కూడ తహాజ్జుద్‌కు అలవాటు పడిపోయారు.

ఖులఫాయే రాషిదీన్‌ల కాలంలో జరిగిన యుద్ధాలను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: ఇస్లాం ధర్మం కేవలం ఎదుర్కోవడాన్నే బోధించలేదు. కొన్ని సందర్భాలలో లభించునట్టి ప్రయోజనాల కోసం కొంత మేరకు దౌర్జన్యాన్ని కూడ భరించమని నేర్పించినది. ఈ క్రమంలోనే ఒకవేళ ఎవరైన నీ చెంపపై కొట్టినచో నీవు కూడ అతని చెంపపై కొట్టుమని అల్లాహ్‌తాలా అనుమతిని ఇచ్చినప్పటికి, ఒకవేళ ఎదురుతిరగడం వలన ప్రయోజనాలకు నష్టాన్ని కల్గుచున్నట్లు భావిస్తున్నచో అక్కడ మౌనాన్ని ప్రదర్శించుము. చెంప దెబ్బకు చెంప దెబ్బనే సమాధానంగా ఇవ్వకుము. కావున సాధారణముగా యుద్ధం విషయంలో ప్రస్తావించబడు ఆధారాలను చూసినచో అవి హజ్రత్ అబూబకర్, హజ్రత్ ఉమర్, హజ్రత్ ఉస్మాన్‌లపై శత్రువులు చేయు ఆరోపణలను ఖండిచేస్తాయి. హజ్రత్ అబూబకర్ రజి ఎలాంటి దౌర్జన్యం చేయలేదని ఖైసర్‌యే దౌర్జన్యం చేశాడని, హజ్రత్ ఉమర్ రజి ఎలాంటి దౌర్జన్యం చేయలేదని, కిస్రాయే దౌర్జన్యం చేశాడని, హజ్రత్ ఉస్మాన్ ఎలాంటి దౌర్జన్యం చేయలేదని, అఫ్గానిస్తాన్ మరియు బుఖారా సరిహద్దు ప్రాంతాలకు చెందిన తెగలు, చెంచులే దౌర్జన్యంచేశారని తెలుస్తున్నప్పటికి హజ్రత్ అబూబకర్ వారిని ఎందుకు క్షమించలేదు, హజ్రత్ ఉమర్ వారిని ఎందుకు క్షమించలేదు, హజ్రత్ ఉస్మాన్ వారిని ఎందుకు క్షమించలేదు అనే విషయానికి సరైన ఆధారం లభించడం లేదు. వారు పోరాడుటకు బయలు దేరినప్పుడు ఖైసర్‌తో మీ ఫలాన సైనికుడు ఫలాన తప్పు చేశాడని, ఒకవేళ మీ ప్రభుత్వం ఈ విషయంలో క్షమాపణలు కోరినచో మేము మిమ్ములను క్షమిస్తామని, ఒకవేళ క్షమాపణలు కోరనిచో మేము మీతో యుద్ధం చేస్తామని చెప్పవలసి ఉండెను. అదే విధముగా మీతో లేదా మీ సైనికులలో కొందరి ద్వారా ఫలాన సమయంలో మాపై దౌర్జన్యం జరిగింది. శత్రువులను క్షమించాలని మాకు బోధించడం జరిగింది. కావున ఒకవేళ మీరు క్షమాపణలు కోరుకున్నచో మేము మిమ్ములను క్షమిస్తాము అని వారు ఎక్కడ కూడ ఖైసర్ ముందు ప్రస్తావించ లేదు. అందుకు భిన్నముగా ఎప్పుడైతే వారు దౌర్జన్యానికి పాల్పడ్డారో వెంటనే వారిని ఎదురించుటకు, వారితో యుద్ధం చేయుటకు ముసల్మానులు సిద్ధమైయ్యారు. ఆ తరువాత కూడ అలా ఎదురించడాన్నే కొనసాగించారు. కిస్రా సైనికులు ఇరాక్ సరిహద్దు ప్రాంతాలపై దాఢి చేసినప్పుడు రాజకీయ పరంగా అనుచరులు మరియు కిస్రాల మధ్య యుద్ధం అనుమతించ బడింది. కాని ఉత్తమ సుగుణాల వలన హజ్రత్ ఉమర్ కిస్రాతో బహుశా నీవు దాడి చేయమని అనుమతినివ్వకపోవచ్చును. కేవలం సైనికులే స్వయముగా దాడులు చేయవచ్చును. అందుకే మేము ఆ దాడులను క్షమించి వేస్తాము అని కాని అందుకు నీవు మమ్ములను క్షమాపణలు కోరుకొనుము, అట్టి చర్యకు సిగ్గుపడుము అని కూడ చెప్పవచ్చును. కాని వారు అలా చేయలేదు. అదే విధముగా హజ్రత్ ఉస్మాన్ తన ఖిలాఫత్ కాలంలో శత్రువులతో మీరు నిశ్చయముగా దౌర్జన్యం చేశారు కాని, శత్రువులను కూడ క్షమించమని మా ధర్మ శాస్త్రము మాకు బోధిస్తున్నది కావున మేము మీ తప్పులను క్షమించి వేస్తున్నాము అని ఏనాడు చెప్పలేదు. పైగా దాడులను చూసిన వెంటనే యుద్ధానికి సిద్ధమైయ్యారు. సైన్యాని పంపించారు. యుద్ధం చేశారు. ఆ యుద్ధాలను కొనసాగిస్తూనే వచ్చారు. ఇలా ఎందుకు చేశారు? అనే విషయాన్ని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. ఒకవేళ మనం శ్రద్ధగా పరిశీలించినచో బహిర్గతపరంగా ఆపదలు తొలిగిపోతున్న తరుణంలో అంతర్గత అల్లరులు, అలజడులు ప్రారంభమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హజ్రత్ అబూబకర్ రజి గ్రహించారు. అందుకే వారు ఈ దాడులు ఖైసర్ చేయలేదు అల్లాహ్ తాలాయే చేయించాడు తద్వారా ముసల్మానులు అట్టి ఆపదల నుండి తమను తాము రక్షించుకొంటూ తమను తాము సంస్కరించుకుంటారు, తమలో ఒక నూతన జీవితాన్ని, నూతన మార్పును కల్పించుకుంటారు అని కూడ తెలుసుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి కూడ కిస్రా దాడులు చేయలేదని, తద్వారా ముసల్మానులు నిర్లక్ష్యముగా ఉండకూడదని, సోమరిపోతులు కాకూడదని, నేలను అంటుకొనియే కూర్చుండిపోకూడదని, ప్రపంచ కార్యకలాపాలలోనే మునిగి పోకూడదని ఎల్లప్పుడు చురుకుగా, తెలివిగా ఉండాలని అల్లాహ్ తాలాయే ఈ దాడులు చేయించాడని అర్థం చేసుకున్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి కూడ ఆయా తెగల వారు ముసల్మానులపై దాడులు చేయలేదు. ముసల్మానులు ఎల్లప్పుడుఉత్సాహంగా ఉండడం కోసం, వారిలో ఒక నూతన జీవితాన్ని, నూతన స్ఫూర్తిని నింపడానికే అల్లాహ్ తాలా ఆయా తెగల ద్వారా దాడులు చేయించాడని తెలుసుకున్నారు.

ఈ విషయాన్ని ఒక జుమా ప్రసంగంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తెలిపారు. ఈ విషయాన్నే ఆధారం చేసుకొని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక విషయాన్ని కూడ ప్రకటించారు. జమాఅత్‌కు హితోపదేశం చేశారు. ఆపదలు ఎదురైతాయి, కష్టాలను అనుభవించ వలసి వస్తుంది. ఫలితముగా ఆధ్యాత్మిక ప్రగతి లభిస్తుంది. ఈ నియమాన్ని ఒకవేళ మనం ఈ రోజు కూడ గుర్తుంచుకున్నచో ఈ ఆపదలు, కష్టాలు మనలను దేవుని సాన్నిహిత్యానికి దగ్గరికి చేర్చుతాయి అనే విషయాన్ని కూడ గుర్తుంచుకోవాలి. ఫలితముగా మన విజయాలకు ఇవే కారణమవుతాయి. ఒకవేళ మనం ఈ విషయాలను చూసి భయపడి వెనుకడుగు వేసినచో, తమ సంస్కరణ వైపు శ్రద్ధ కనబర్చనిచో అభివృద్ధి కుంటు పడుతుంది. అభివృద్ధి చెందిన తరువాత, కష్టాలు దూరమైన తరువాత కూడ మనం అనుబంధం అల్లాహ్ తాలాతో ముడిపడియే ఉండాలి. ప్రత్యేకించి నేడు కూడ అల్లాహ్ తాలాతో మన అనుబంధాన్ని బలపేతం చేసుకోవడం కోసం మనం ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. తమ ఆధ్యాత్మిక ప్రగతి, ధార్మికతను బలోపేతం చేసుకోవడం కోసం కృషి చేసుకోవాలి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: ఒకవేళ మనం ఈ విషయాలను అర్థం చేసుకోనిచో మనం దేనిని అర్థం చేసుకోలేదని తెలుసుకోవాలి. కావున నేటి కాలంలో కూడ ఈ విషయాలను ప్రతి అహ్మదీయుడు అర్థం చేసుకోవాలి.

.......................ఖుత్బా సానియా..............

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

## హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆన్‌లైన్ సమావేశాలు, భేటి కార్యక్రమాలు.

సయ్యిదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు బెల్జియంకు చెందిన జాతీయ కార్యవర్గ సమావేశం అంతర్జాలం ద్వారా 26 సెప్టెంబర్ 2021 శనివారం రోజున నిర్వహించారు. ఈ సమావేశం ఓకల్‌కు చెందిన బైతుల్ ముజీబ్ మస్జిద్ పురుషుల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ జర్నల్ సెక్రటరీకి కొన్ని సూచనలు, మార్గదర్శకాలు చేశారు. ఈ క్రమంలోనే 100% నివేదికలు కేంద్రానికి పంపిచాలని, జమాఅత్‌లను పర్యవేక్షించాలని, నివేధికలపై చర్చలు జరపాలని, తద్వారా వారికి కూడ వారు చేసిన పనులను గూర్చి తెలుసుకోవడం జరిగినట్లుగా తెలుస్తుందని తరువాత ఇంకా మెరుగ్గా సేవలందిస్తారని తెలిపారు. వారికి వారి నివేధికలకు చెందిన లోటుపాట్లు తెలియజేయనిచో వారు చేస్తున్న పనియే సరిపోవునని, పని చేసిన చేయకపోయినా కూడ నివేధికలు పంపినచో సరిపోతుందని భావిస్తుంటారు.

మరల హుజూర్ అన్వర్ తాలీముల్ ఖుర్‌ఆన్ మరియు వఖ్ఫే ఆర్జి సెక్రటరిని మీ కార్యవర్గసభ్యులలో ఎంత మంది వఖ్ఫే ఆర్జి చేశారు అని అడిగారు. అందుకు తాలీముల్ ఖుర్‌ఆన్ మరియు వఖ్ఫే ఆర్జి సెక్రటరి ఎవరు కూడ చేయలేదని సమాధానం ఇచ్చారు. అందుకు హుజూర్ అన్వర్ చిరునవ్వు చిందిస్తూ " దీపం క్రిందే చీకటి" అని అన్నారు. ఆపై ఒకవేళ మీరే వఖ్ఫే ఆర్జి చేయనిచో ఇతరులు ఎలా చేయగలరు? అని ప్రశ్నించారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ మరల వారితో " మీ కార్యవర్గ సభ్యులలో ఎంత మంది సభ్యులు పిల్లలకు లేదా పెద్దలకు ఖుర్‌ఆన్‌ను చదవడం నేర్పించారు?" అని ప్రశ్నించారు. అందుకు తాలీముల్ ఖుర్‌ఆన్ మరియు వఖ్ఫే ఆర్జి సెక్రటరి ఎవరు కూడ ఎవరికి నేర్పించలేదని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు ఒకవేళ కార్యవర్గ సభ్యులే సరిగా తమ బాధ్యతలను నెరవేర్చనిచో ఇతరులపై వారు ఎలాంటి ప్రభావితుల్ని చేయగలరు?. ముందుగా మీరు మీ ఇంటి నుండి ఈ పనిని ప్రారంభించండి. ఒకవేళ మీరు మీ బాధ్యతలను నెరవేర్చనిచో ఇతర సభ్యులకు కూడ ఈ బాధ్యతలను అలవర్చుకోరు. ముందుగా వారు మీ నడవడికను చూస్తారు. అలాంటప్పుడు వారు ఎలా ముందుకు రాగాలరు? కావున ముందుగా మీరు మీ కార్యవర్గ సభ్యులందరు సమయాన్ని కేటాయించి వఖ్ఫే ఆర్జి ఫారంను నింపండి. సంవత్సరం పేరు మీద రెండు వారాల వఖ్ఫే ఆర్జిని చేసి చూపండి. ఆ తరువాత మీరు ఎక్కడెక్కడ ఉన్నారో మీ మీ ప్రాంత సదర్‌లతో సంప్రదింపులు జరిపి ఎంత మందికి ఖుర్‌ఆన్ చదవడం రాదు?, వారికి ఖుర్‌ఆన్ చదవడం నేర్పించుటకు ఏదైన మార్గం ఉన్నదా? లేదా? ఒకవేళ ఏర్పాట్లు లేనిచో కనీసం మీ కార్యవర్గ సభ్యులైన వారికి నేర్పిస్తున్నారా? లేదా తెలుసుకోండి. అదే విధముగా మీ వద్ద ఉన్నటు వంటి 14 జమాఅత్‌లకు చెందిన సదర్‌గార్లకు, అక్కడి కార్యవర్గ సభ్యులకు కూడ తమ తమ ఆదర్శవంతమైన నడవడికను ప్రదర్శించండి అని వారిని కోరండి. ఆ తరువాత అన్సారుల్లాహ్ కార్యవర్గ సభ్యులతో కూడ సహకారంను తీసుకోండి. వారి కార్యవర్గ సభ్యులను కూడ వఖ్ఫే ఆర్జి చేయడం కోసం ముందుకు రమ్మని ఆహ్వానించండి. ఖుర్‌ఆన్ కరీంను చదవడం నేర్పించండి అని కోరండి. ఆ తరువాత ఖుద్దాముల్ అహ్మదియ్యాతో సంప్రదింపులు జరపండి. ఆ తరువాత లజ్నా ఇమాఅల్లాహ్ సభ్యులను కూడ సంప్రదించండి. ఒకవేళ మీరు ఇలా కార్యవర్గ సభ్యులనే సంప్రదించడం ప్రారంభించినచో అన్ని చోట్ల, అన్ని జమాఅత్‌లలో ఉపశాఖల ద్వారా కూడ 80% పనులు పూర్తి చేయబడుతాయి. ఆ తరువాత కేవలం ఫారంను నింపడమే మిగిలిపోతుంది. ప్రజల వెనుక పడడంలో అర్థమేలేదు. పదవిదారులు ఒకవేళ తమ తమ బాధ్యతలను నిర్వహించినచో ప్రజలు కూడ స్వయముగా సహకరించుటకు ముందుకు వస్తారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సెక్రటరి ఇషాఅత్‌కు ఈ క్రింది విధమైన సూచనలు ఇచ్చారు. మీ దేశంలో ఎంత మంది ఉర్దూ మాట్లాడగలరు, ఫ్లెమిష్ భాషను మాట్లాడగలరు, ఎంత మంది ఫ్రెంచ్ భాషను మాట్లాడగలరు, ఎంత మంది బెంగాలీ భాషను, ఎంత మంది ఆఫ్రికన్ భాషలను, ఎంత మంది అరబ్ భాషలను మాట్లాడగలరు? వారి కోసం ఏమి చేయాలి? అనే విషయాలు మీకు తెలిసి ఉండాలి. అదే విధముగా అత్తఖ్వా సంచికను అరబ్ ప్రజలు చదువుతారు కావున వారి వరకు ఈ పత్రికను చేరవేయుటకు ప్రయత్నించాలి.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య కూడ కొన్ని సూచనలు ఇచ్చారు. మీకు 15 నుండి 25 సంవత్సరాల మధ్య ఎంత మంది యువకులు ఉన్నారు అనే విషయం కూడ తెలిసి ఉండాలి. తద్వారా వారిని అనుసరించి మీరు మీ కార్యక్రమాలను నిర్వహించవచ్చును. అదే విధముగా 25 నుండి 40 సంవత్సరాల వయస్సు గల యువకుల సంఖ్య కూడమీకు తెలిసి ఉండాలి. తద్వారా వారికి అనుగుణమైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో సౌకర్యం ఏర్పడుతుంది. అదే విధముగా ఉర్దూ, ఫెలిమేషన్, ఫ్రెంచ్ భాషలను ఎంత మంది మాట్లాడుతూరు అనే విషయం కూడ మీకు తెలిసి ఉండాలి.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సెక్రటరీ వఖ్ఫేనౌను అడిగి తెలుసుకోగా వారు కూడ అసంతృప్తి కరమైన అనగా 15 సంవత్సరాలకు పైబడిన వఖ్ఫే నౌ వారి సరైనా సంఖ్య తెలియదని సమాధానాలను ఇచ్చారు. అందుకు గాను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సెక్రటరి వఖ్ఫేనౌకు ఈ క్రింది సూచనలు ఇచ్చారు. నేను పదే పదే మీకు సర్క్యులర్స్ పంపిస్తున్నాను. 15 సంవత్సరాల తరువాత వఖ్ఫే నౌ ఫారాన్ని పునరుద్దరించాలి. 18 సంవత్సరాలకు తరువాత యునివర్సిటీకి చేరుకున్న తరువాత మరల ఫారాన్ని పునరుద్దరించాలి. ఆ ఫారంలో వారు తమ వఖ్ఫ్‌ను కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని కూడ స్పష్టముగా తెలియపర్చాలి. అందుకు సెక్రటరి వఖ్ఫే నౌ గారు ఇలాంటి కొన్ని ఫారాలను పంపించాము అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు కొన్నింటినే పంపించారా? అలా అయినచో వాటి వలన ఏం ప్రయోజనం అని ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు.

(తరువాత సంచికలో).

**హదీస్ వాఖ్యములు**

"ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"

(అబూ దావూద్, కితాబుల్ మనాసిక్)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**

అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 04 NOV 2021 Issue No. 44.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటనల నివేదిక. 25 అక్టోబర్ శుక్రవారం 2013.

(గత సంచికత తరువాత)

జుమా ప్రసంగం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ జుమా నమాజ్ మరియు అసర్ నమాజ్‌లను చదివించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

నేటి మస్జిద్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం మరియు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇమామత్‌లో జుమా నమాజ్ చదవడం కోసం సిడ్నీ, మెల్బొరన్, కెంబ్రా, ఎడ్‌లీడ్ దేశాలకు చెందిన జమాఅత్ సభ్యులు తమ కుటుంబసభ్యులతో కలసి సుదూర ప్రయాణాలు చేసి బర్జ్‌బన్‌కు చేరుకున్నారు. సిడ్నీ మరియు కెంబ్రా జమాఅత్ సభ్యులు రహదారి గుండా ప్రయాణాలు చేశారు. ఈ ప్రయాణానికి సుమారు 12 గంటల సమయం పడుతుంది. అదే విధముగా మెల్బొరన్ మరియు ఎడ్‌లీడ్ ను ండి వచ్చేవారు 3 నుండి 4 గంటల విమాన ప్రయాణం చేసి బర్జ్‌బన్‌కు చేరుకున్నారు. జుమా నమాజ్ చదివిన తరువాత మరల అదే విధముగా తిరుగు ప్రయాణంను ప్రారంభించారు.

వ్యక్తి గత మరియు కుటుంబ సభ్యులతో ఆత్మీయ భేటి:-

కార్యక్రమము ప్రకారం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 6గంటల 30 నిమిషాలకు తమ కార్యాలయానికి వచ్చారు. ఆ తరువాత ఫ్యామిలీ సభ్యులతో భేటిల కార్యక్రమము ప్రారంభమైనది. ఈ రోజు సాయంత్రంకు చెందిన భేటిలో 57 కుటుంబాలకు చెందిన 269 మంది సభ్యులు తమ ప్రియతమ ఖలీఫాను కలుసుకునే భాగ్యాన్ని పొందారు. ఈ సమయంలోననే కెనాడా నుండి వచ్చిన మరో ఇద్దరు సభ్యులు కూడ భేటి అయ్యే భాగ్యాన్ని పొందారు.

ప్రతి ఒక్కరు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఫోటో దిగారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ప్రేమానురాగాలతో విద్యార్థుని విద్యార్థులకు పెన్నులను బహుకరించారు. చిన్న పిల్లలకు చాక్లెట్ ఇచ్చారు. ఈ భేటి కార్యక్రమము 9 గంటల 20 నిమిషాల వరకు కొనసాగింది.

ఆమీన్ కార్యక్రమము:-

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌కు చేరుకొని కార్యక్రమము ప్రకారం ఆమీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ క్రింది 25 మంది బాలబాలికల నుండి పవిత్ర ఖుర్ఆన్‌కు చెందిన ఒక్కొక్క సూక్తిని విన్న తరువాత చివరిలో దుఆ చేయించారు.

చిరంజీవి అతాఉల్ కరీం, దానియాల్ అహ్మద్, కామిల్ అహ్మద్, కామ్రాన్ అహ్మద్, అహ్మద్ ఆరిఫ్, కాషిఫ్ రహీం, మదీముల్ హఖ్, స్వాలీహ్ అహ్మద్, సర్మద్ అహ్మద్, స్యద్ అహ్మద్ జావేద్, లబీబ్ అహ్మద్, హిమాద్ అహ్మద్, ఖాసి రహీం, షకీల్ అహ్మద్, ఇబ్తిసామ్ అస్లం.

సౌభాగ్యవతి ఆఫియా నబీల్, ఆలియా సబాహత్, అమీనా కవల్, అన్అమ్ బషీర్, ఆతిఫా జావేద్, మాహమ్ కాషిఫ్, మారిఅ వఖాస్, షాఫియా నూర్ ఖమర్, జోహా అలీమ్ ఖాన్, హిబతుల్ వహీద్, అలీషా ఖమర్.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మఘ్రిబ్, ఇషా నమాజ్‌లను చదివించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

### 26 అక్టోబర్ శనివారం 2013

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం వేళ 4 గంటలకు మస్జిద్ మస్రూర్‌కు వచ్చి ఫజర్ నమాజ్‌ను చదివించారు. నమాజ్ చదివించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఉదయం వేళ కార్యాలయ పనులను, ప్రపంచ నలు మూలల నుండి వచ్చినటు వంటి ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలించారు. అందుకు తగిన సూచనలు, సలహాలు మార్గదర్శకాలు కూడ ఇచ్చారు.

**బర్జ్‌బాన్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాల సందర్శన:-**

ఈరోజు ప్రాంతీయ జమాఅత్ బర్‌బాన్ నగరానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలను సందర్శించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 12 గంటల 15 నిమిషాలకు తమ నివాసం నుండి బయటికి వచ్చారు. కార్యక్రమము ప్రకారం హుజూర్ అన్వర్ సందర్శన కోసం బయలు దేరినారు. బయలు దేరుటకు ముందు హుజూర్ అన్వర్ దుఆ చేయించారు.

సుమారు 100 కిలోమీటర్ల దూరాన్ని గంటన్నర సమయంలో పూర్తి చేసి 1:45 నిమిషాలకు దురన్‌బాబ్ ప్రాంతంలోని ట్రోఫికల్ ఫ్రూట్ వరల్డ్ & రిసర్చ్ పార్క్‌కు చేరుకున్నారు. అక్కడి పార్క్ అధికారులు తమ సిబ్బందితో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలాకు స్వాగతం పలికారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఆ తోట యజమానితో సంభాషణలు జరిపారు. ఆ తోట యజమాని హుజూర్ అన్వర్‌తో ఇలా అన్నారు. గత 40 సంవత్సరాలుగా తాను ట్రోఫికల్ ఫుడ్ వరల్డ్‌కు యాజమాన్యం వహిస్తున్నట్లుగా, తన భార్య, కుమార్తే, ఇద్దరు బంధువులు కలసి ఈ తోట నిర్వాహణలో సహకరిస్తున్నట్లుగా తెలిపారు. ఈ తోఓట 200ల ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి యున్నది. ఈ తోటలో ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన 500ల రకాలకు చెందిన ఫలములు గలదు. ప్రతి రకపు ఫలములలో వేరు వేరు రుచులకు చెందిన ఫలములు కూడ గలవు.

హుజూర్ అన్వర్ వివరాలు అడిగి తెలుసుకోగా తోట యజమాని ఇలా తెలిపారు. మేము ఈ ఫలములను సిడ్నీ మరియు బర్జ్‌బాన్ మార్కేట్‌కు పంపిణి చేస్తాము.

ఇక్కడి ఆస్ట్రేలియాలోని పూరాతన తెగలకు చెందిన అబోరిజినల్ కమ్యూనిటికి చెందిన ముగ్గురు ప్రతినిధులు తండ్రి మరియు అతని ఇద్దరు కుమారులు తమ సాంప్రదాయ దుస్తువులలో తమ సాంప్రదాయ వ్యాధ్యాలతో హుజూర్ అన్వర్‌ను కలుసుకోవడానికి వచ్చారు. వారు ముగ్గురు కలసి తమ కళను ప్రదర్శించారు. అంతేగాకా డిడ్‌గేరిడోకు ద్వారా మ్యూజిక్ చెందిన అనేక స్వరాలను ఆలాపించారు. రెండవ వ్యక్తి ప్రతి స్వరానికి వివిధ రకాలుగా తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తండ్రి ఒక్కొక్క స్వరాన్ని పరిచయం చేస్తూ ఆయా స్వరాల ద్వారా వారు శాంతియుత సందేశాన్ని ఇస్తున్నట్లుగా తెలిపారు. డిడ్‌గేరిడోకు చెందిన మ్యూజిక్ పరికరాన్ని చెట్టుకు చెందిన ఒక పెద్ద కొమ్మతో గాని లేదాచెట్టు మొదలుతో గాని దాని లోపలి భాగాన్ని తొలిచి రంధ్రాన్ని ఏర్పర్చి తయారు చేస్తారు. సుమారుగా అది ఒక మీటర్ పొడుగు ఉంటుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొంత సమయం వరకు వారి ప్రదర్శనను వీక్షించారు. (తరువాత సంచికలో)

**126 వ ఖాదియాన్ వార్షిక బహిరంగ సభ దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించబడును.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz